# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 30, జూన్ 2023 | 16 పేజీలు


## భక్తిశ్రద్ధలతో.. ఘనంగా బక్రీద్ వేడుకలు



2వ పేజీలో...

## పచ్చ బంగారం ధర

# పై పైకి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులు గత సంవత్సరం పసుపు పంటను సాగు తక్కువ ధరకు విక్రయించగా నేడు ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రైతులు పసుపు పంటను అధికంగా వేసే రైతులు మధ్యలో ధర తగ్గడంతో కొంత తగ్గించి మళ్లీ ఎక్కువగానే గత సంవత్సరం సాగు చేశారు. కాగా జగిత్యాల జిల్లాలో రైతులు 40 నుండి 45 వేల ఎకరాల్లో పసుపు పంటను సాగు చేస్తున్నారు. గత సీజన్లో కురిసిన భారీ వర్షాల వల్ల పసుపు రైతులకు సరైన ధర,దిగుబడి రాకుండా రైతులు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు.

- తొమ్మిది వేలు దాటిన పసుపు ధర
- ఏప్రిల్‌లో రూ.6 వేల లోపు మాత్రమే
- స్పైస్ బోర్డు ద్వారా రైతులకు అవగాహన
- కోల్డ్ స్టోరేజీలో నిల్వ
- ధర పెరగడంతో ఆనంద వ్యక్తం చేస్తున్న రైతులు



2 లో..

## గ్రూప్ 4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో

# హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జులై 1న ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 9.45 వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.15 గంటల వరకు పరీక్షా సెంటర్‌లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని రావద్దని, ఒరిజినల్ హాల్ టికెట్‌తోపాటు ఒరిజినల్ వ్యాలిడిటీ ఫొటో, ఐడి గుర్తింపు కార్డు తీసుకొని రావాలని సూచించారు.

దొంగతనాలకు పాల్పడుతున్న

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

- కర్ణాటకలో అరెస్ట్ చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్, వేములవాడ పోలీసులు
- 2,60,000లు నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం





2లో...

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి వేములవాడ పోలీసులు కర్ణాటకలో అరెస్ట్ చేసి జిల్లాకు తీసుకురాగా గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో విలేకరుల ఎదుట వివరాలు వెల్లడించారు.




# పచ్చ బంగారం ధర పైపైకి

మొదటి పేజి తురువాయి..

గత సీజన్లో కురిసిన భారీ వర్షాల వల్ల పసుపు రైతులకు సరైన ధర,దిగుబడి రాకుండా రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.కాగా పసుపు రైతులకు ఇప్పుడిప్పుడే మంచి ధర పలుకుతుంది.గత వారం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర రూ.9269/- పలికింది.స్పైస్ బోర్డు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో ఈ సీజన్లో ధర తక్కువున్న కారణంగా రైతులు కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేసుకున్నారు.ఇప్పుడిప్పుడే పసుపు ధరలు కొంత మేరకు ఆశాజనకంగా ఉండడంతో రైతులు అమ్మడానికి మార్కెట్ యార్డుకు తీసుకొస్తున్నారు.కాగా జగిత్యాల జిల్లాలో జగిత్యాల, లక్ష్మీపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల,మెట్పల్లి తదితర ప్రాంతాల్లో పసుపు పంటను రైతులు ఎక్కువగా సాగుచేస్తుంటారు.జగిత్యాల జిల్లాలో ఇబ్రహీంపట్నంకు చెందిన రైతులకు 9200-9300 వరకు ధర పలికింది.దీంతో కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేసుకొని అమ్ముకున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అటు వ్యాపారస్తులు కూడా ప్రస్తుతం రేట్లు ఆశాజనకంగా ఉన్నాయని,మేలైన పసుపు ఉంటే రూ.10 వేలు ధరకు కూడా కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్నారు.కాగా అతివృష్టి అనావృష్టితో పంట దిగుబడి పొందుతున్నప్పటికీ రేటు సక్రమంగా లేకపోవడం కోల్డ్ స్టోరేజిలలో నిల్వ చేసుకుందామంటే స్టోరేజిలు ఎక్కువగా లేక రైతులు పంటలను వెంటనే అమ్ముకుంటున్నారు.ప్రభుత్వం కోల్డ్ స్టోరేజిలు ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు చేసి,ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందజేస్తే పంటలు నిల్వచేసుకుంటామని రైతులు కోరుతున్నారు.




**పసుపు పంట కోల్డ్ స్టోరీజీల నిల్వ చేయడంతోనే లాభం**

**ఎన్.దన్నయ్య, రైతు ఇబ్రహీంపట్నం**



గత సంవత్సరం పసుపు పంట వేశానని,అధిక వర్షాల కారణంగా పంట దిగుబడి తక్కువగా వచ్చిందని మార్చి,ఏప్రిల్ మాసంలో పసుపు క్వింటాళు ధర రూ.4 వేలు మాత్రమే ఉన్నదని,పంట పెట్టుబడి కూడా రావడం లేదని గ్రహించి,స్పైస్ బోర్డు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో కొద్దిపాటి దిగుబడి వచ్చిన పసుపును వాసవి కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేశానని దీంతో ఇప్పుడు నిజామాబాద్ మార్కెట్లో విక్రయించగా క్వింటాళ్లకు రూ.9300/- ధర పలికిందని మండ పసుపుకు రూ.7900/- క్వింటాళు ధర వచ్చిందని,పసుపు సాగు చేయగా పెట్టుబడి కంటే కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేయడం చేయడంతోనే లాభం వచ్చిందని,రైతుల ప్రతి పంటను కోల్డ్ స్టోరేజిలో నిల్వ చేసుకొని అధిక ధరలు వచ్చినప్పుడే అమ్ముకోవాలని పేర్కొన్నారు.

**పసుపు పంటతో తీవ్రంగా నష్టపోయాం**

**నల్ల స్వామిరెడ్డి,రైతు లక్ష్మీపూర్**



గత సంవత్సరం పసుపు పంట అధిక మొత్తంలో వేశామని,ఎకరానా 1.50 లక్షల పెట్టుబడి వచ్చిందని అధిక వర్షాలతో కొంత వరకు పసుపు పంట దిగుబడి వచ్చినప్పటికీ ఏప్రిల్ ప్రాంతంలో క్వింటాళుకు రూ.4 వేల నుండి 4 వేల 500 మాత్రమే ఉన్నదని ఆ సమయంలోనే 4వేలకే అమ్ముకున్నానని అన్నారు.ఎకరానికి 40 నుండి 50 వేల నష్టం వచ్చిందని,మే,జూన్ మాసంలో రూ.8 వేలు నుండి 9 వేల 500 వరకు క్వింటాళ్లకు రేటు ఉన్నదని,పసుపు నిల్వ చేసుకున్నవారికి లాభాలు వస్తున్నాయని జగిత్యాల ప్రాంతంలో కోల్డ్ స్టోరేజిలు ఎక్కువగా లేకపోవడం ఉన్న కోల్డ్ స్టోరేజిలను కొందరు రైతులు నిల్వ చేసుకుంటున్నారని దీంతో పంటను త్వరగా అమ్ముకోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా కోల్డ్ స్టోరేజిలను నిర్మించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

**పసుపు పంట క్వింటాళ్లుకు రూ.10 వేల వరకు కొనుగోలు చేస్తాం ట్రేడర్ పసుపు మార్కెట్, నిజామాబాద్**



గత మార్చి, ఏప్రిల్ మాసంలో రేటు తక్కువగా ఉన్న మాట వాస్తవమేనని,ఇప్పుడు క్వాలిటీ ఉంటే 9 వేల నుండి 10 వేల వరకు క్వింటాళ్లకు పసుపు కొనుగోలు చేస్తామని,కిసాన్ పసుపు పంట రైతులు పెట్టుకుంటే అధిక ధర పొందవచ్చునని పేర్కొన్నారు.

# జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కరీంనగర్జిల్లా కొత్తపల్లి మండలం లక్ష్మీపూర్కు చెందిన కళ్లెం శ్రీనివాస్ కరీంనగర్ జిల్లాలో బోర్వెల్ దుకాణం నడుతూ జీవిస్తున్నాడు. శ్రీనివాస్ జూన్ 3వ తేదీన లక్ష్మీపూర్ నుండి తన బెలోనో కారులో వేములవాడకు వచ్చి బొమ్మస్వామి అనే వ్యక్తిని కలువగా అతని వద్ద నుండి చెక్కు తీసుకొని వేములవాడ హెచ్డిఎఫ్సి బ్యాంకులో డబ్బులు డ్రా చేసి 5 లక్షల రూపాయలను టవల్లో కట్టి డ్రైవర్ వెనుక జిప్ కవర్ సీటులో ఉంచాడు. అనంతరం ఆర్అండ్ఆర్ కాలనీలోని తన సోదరి ఇంటికి వెళ్లి బయటకు వచ్చి చూడగా కారు వెనుక అద్దాలు పగులగొట్టి ఉండడంతో పాటు కారులో ఉన్న 5 లక్షల రూపాయలు కనిపించక పోవడంతో డబ్బుకోసం వెతికినా కనబడలేదు. దీంతో వేములవాడ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వేములవాడ డీఎస్పీ ఆధ్వర్యంలో వేములవాడ టౌన్ సిఐ వెంకటేష్, టాస్క్ఫోర్స్ ఎస్ఐ మారుతి సిబ్బంది స్పెషల్ టీంతో పలు కోణాల్లో విచారణ చేపట్టి సాంకేతికత ఆధారంగా నిందితులు కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. వెంటనే స్పెషల్ టీమ్ కర్ణాటక వెళ్లి షిమోగా జిల్లా భద్రావతి తాలూకా కర్ణాటకలోని శివు అలియాస్ శివను అదుపులోకి తీసుకుని జిల్లాకు తీసుకువచ్చి విచారించగా 5 లోల దొంగతనం చేసినట్లు వెల్లడించాడు. దీంతో వేములవాడలో చేసిన రెండు దొంగతనాలలో 2,60,000 లు రికవరీ చేసినట్లు తెలిపారు. అలాగే గత మే నెలలో వేములవాడలో ఓ మెడికల్ షాపు ముందు నిలిపి ఉంచిన మోటార్ సైకిల్లో నుండి 40 వేలు దొంగిలించినట్లు నిందితుడు తెలిపాడన్నారు. పరారీలో ఉన్న మిగతా దొంగలను కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని విధిగా ప్రతిఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేసు త్వరితగతిన చేధించిన స్పెషల్ టీమ్ డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, టాస్క్ఫోర్స్ ఎస్ఐ మారుతి, టాస్క్ఫోర్స్ సిబ్బంది అక్షర్, శ్రీనివాస్లను జిల్లా ఎస్పీ అభినందించారు.



# గ్రూప్ 4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

మొదటి పేజి తురువాయి..

జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలలో 17వేల 927 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ఫోన్లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్పై ఫొటో, సంతకం చెక్ చేసుకోవాలని, హాల్ టికెట్పై ఫొటో సరిగ్గా లేని పక్షంలో గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన 3 పాస్ పోర్టు సైజ్ ఫొటో తీసుకొని రావలని, లేని పక్షంలో పరీక్షకు హాజరు కాలేరని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓఎంఆర్ షిట్పై సూచనలు చదవాలని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నాపత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్నాపత్రంలో 150 ప్రశ్నలను సరి చూసుకోవాలని, 150 ప్రశ్నలు లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్లో ప్రతి అరగంటకు ఒక సారి బెల్ మోగుతుందని, చివరి 5 నిమిషాలను సూచిస్తూ వార్నింగ్ బెల్ మోగుతుందని, దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షిట్పై వైట్నర్, ఎరెజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ పాల్పడితే ఆ ఓఎంఆర్ షిట్ చెల్లదని, పరీక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, ఇతరులను డిస్టబ్ చేయకూడదని, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ అప్పజెప్పిన తర్వాత ఎడమ చేతి బొటన వేలు థంబ్ ఇంప్రెషన్ ఇవ్వాలని తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో.. ఘనంగా బక్రీద్ వేడుకలు



మొదటి పేజి తురువాయి..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల ్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గురువారం ముస్లి సొదరులకు అత్యంత పరమ పవిత్రమైన (ఈదుల్-అజ్హా) బక్రీద్ పండుగను ముస్లిం సొదరులు మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ఉన్న ఈద్గాల వద్ద మత గురువుల సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి సమాధులపై పుష్పాలను సమర్పించారు. అనంతరం పలు మండల కేంద్రాలలో మత గురువులు అల్లాహ్ మానవ జీవిత రహస్యం.. శ్రమపడి జీవించడంపై ముస్లిం సొదరులకు ప్రవక్త బోధనలను వివరించారు. అనంతరం ముస్లిం సొదరులు పేదలకు పలు రకాల దానాలను చేయడంతో పాటు మేకలను, గొర్రెలను (ఖుర్బానీ) జిబాత్ చేసి మాంసాన్ని పంపిణీ చేసారు. వారి ఇండ్లలో ప్రత్యేక వంటకాలు చేసి ప్రత్యేకంగా సేమియాను తయారుచేసి చుట్టుపక్కల వారికి పరిచయస్తులకు పంపిణీ చేసారు. మస్జీద్లలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఐదు సార్లు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేసారు. నియోజకవర్గంలోని పవిత్ర బిజిగిరిషరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ముస్లిం సొదరులకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్లు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస్, సమ్మయ్యలు, పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధిలు ఒకరికొకరు అలైబలై తీసుకుని ఈద్ ముబారక్ (బక్రీద్) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎంఎ హుస్సేన్, మహ్మద్ ఇక్బాల్, ముస్లిం మత గురువులు అఫ్జల్ ఖాద్రి, నజీర్ ఖురేషి, సఫియూర్ రహమాన్, సుఫీయాన్లతో పాటు పలువురు ప్రత్యేక ప్రార్ధనలు తెలిపారు.

# విద్యుదాఘాతంతో గేదె మృతి

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని వేంనూర్ గ్రామంలో గురువారం గుంపుల లక్ష్మణ్కు చెందిన గేదె విద్యుదాఘాతంతో మృతి చెందింది. గ్రామ శివారులో మేతకు వెళ్లిన గేదె విద్యుత్ తీగలు తెగి మీద పడటంతో మృతి చెందింది. దీంతో తనకు 40వేల రూపాయల నష్టం వాటిల్లిందని లక్ష్మణ్ గేదె వద్ద రోధిస్తూ తెలిపాడు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన చీఫ్విప్

ప్రభాతవార్త-హన్మకొండ:

ఎక్సైజ్ కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని తొలి ఏకాదశి సందర్భంగా ప్రభుత్వ చీఫ్విప్వి, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్భాస్కర్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరు ఆయురారోగ్యాలతో సు:ఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# లింబాద్రిని కలిసిన పార్ట్టైం అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 29 ప్రభాతవార్త :

కేయూ పార్ట్టైం లెక్చరర్స్ ప్రొ.ఆర్.లింబాద్రిని కేయూలో కలిశారు. ఈసందర్భంగా ప్రొ. లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్టైం లెక్చరర్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకవెళ్లుతానని, క్యాబినెట్ సబ్ కమిటీకి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించడంపట్ల పార్ట్ టైం లెక్చరర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోల్తికిరణ్గౌడ్, డా.భాగ్యమ్మ, డా.కిరణ్కుమార్, డా.సుధీర్కుమార్, డా.రాజేందర్, డా.రవీందర్, డా.కుమారస్వామి, డా.విజయ, డా.సుజాత, డా.వినోద, డా.కవిత, నాగరాజు,రజని, రవికుమార్, సత్తమ్మ పాల్గొన్నారు.

# సాయిచందర్ పార్థీవ దేహానికి ఘన నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ హఠాన్మరణం బాదాకరమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. అంతకు ముందు గుండెపోటుతో మృతిచెందిన సాయిచందర్ మృతదేహానికి ఎర్రబెల్లి ఘన నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాడ సుబూతి, సంతాపం తెలిపారు.

# మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

## -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త: బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బిజెపి అండతో ఆదాని, అంబానీలు దేశ ప్రజల ధనాన్ని లూటీ చేస్తున్నారన్నారు. 15 లక్షల కోట్ల ప్రజా సంపద ఆవిరైపోయిన ఎంత మాత్రం పట్టించుకుని ప్రభుత్వం, సామాన్యులపై అధిక భారాలు మోపుతూ పేదల నడ్డీ విరుస్తుందన్నారు. ప్రతి ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానని గద్దె ఎక్కాక ఉన్న ఉద్యోగాలు పీకేసారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్ట గొడుతున్నారన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైనటువంటి విద్యుత్ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తు దన్నారు. మోడీ విధానాల మూలంగా ప్రతి ఏటా 12600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, రైతాంగం కోరుతున్న కేంద్రం పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. దళిత గిరిజన మహిళా మైనార్టీ బిసిలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కూడా హరించేందుకు కేంద్ర ప్రభుత్వం పునుకుంటుందన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన మీడియా పై ప్రజాస్వామ్యవాదులపై తీవ్రమైన దాడులకు తెగబడు తుందన్నారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను కేంద్రం నీరుగారుస్తుందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అంశాన్ని మూలన పడేసిందని, బేటి పడావో బేటి బచావో అని ఒక వైపు చెబుతూనే మహిళలపై అత్యాచారం చేసిన వారిని నిసిగ్గుగా వదిలిపెడుతుందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఆశ వల్లకిలో ఊరేగిస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలు ఎలా సరిపోతాయని, 5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, 10 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్, నిరుద్యోగ భృతి, కౌలు రైతు లందరికి గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని, ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# సాయి చందుకు కొవ్వొత్తులతో నివాళి



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ మరణించిన సందర్భంగా వారికి కొవ్వొత్తులతో ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాటలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన కళాకారుడు అని అన్నారు. రాతిబొమ్మలోనా కొలువైన శివుడా అంటూ తన పాటతో ఎన్నో హృదయాలను కదిలించిన వ్యక్తి సాయిచంద్ అని అన్నారు. ఉద్యమంలో సాయి చంద్ కీలకపాత్ర వహించారని, వారి అకాల మరణం యావత్ తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని అన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి సాయి చంద్ కు స్థానిక ప్రజలతో కలిసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామ రాజేందర్, గుండేటి సాగర్, జిగురు రాజేందర్, మెరుగు మల్లయ్య, కుమార్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఐ క్యాంప్

పాలకుర్తి, ప్రభాతవార్త.




మండలంలోని బసంతనగర్‌లో ఆలయ ఫౌండేషన్, శంకర్ ఐ విజన్ సంయుక్త నిర్వాహణలో జులై 1, 2 తేదీల్లో మెగా ఐ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు మల్క రామస్వామి, పరికిపండ్ల రాము, పుప్పాల దయానంద్ పేర్కొన్నారు. ఈ మేరకు వారు బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఐఎఎస్ నరహరి గత పది సంవత్సరాల నుంచి పాలకుర్తితోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే గత నెలలో బసంతనగర్‌లో తన తండ్రి పేరు మీద శంకర్ ఐ విజన్ సహకారంతో కంటి ఆసుపత్రి నిర్మించారని మల్క రామస్వామి, దయానంద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఐ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని, గత నెలలో 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఈ క్రమంలో జులై 1, 2వ తేదీల్లో మెగా ఐ క్యాంప్‌నిర్వహిస్తున్నామని, హైదరాబాద్‌నుంచి శంకర్ ఐ విజన్ నేత్ర వైద్యులు రానున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఫౌండేషన్ సభ్యులు కోరారు.

# కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ గౌస్

గోదావరిఖని, ప్రభాతవార్త: కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ గౌస్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులు జారీ చేయగా, గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ గౌస్ నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు సరైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మొహమ్మద్ గౌస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో బూర్ల శ్రీనివాస్, ముస్తాఫా, నజీముద్దీన్, కౌటం సతీష్ తదితరులున్నారు.



# ఘనంగా బక్రీద్ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను పురస్కరించుకుని తమ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వీణవంకలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త : త్యాగానికి మానవ సేవకు ప్రతీకైన బక్రీద్ 'ఈద్-ఉల్-అదా' పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద గురువారం ఘనంగా సామూహిక నమాజ్ నిర్వహించారు. ఉమ్మడి మండలంలోని శాఖపూర్, గుల్లకోట, జగదేవ్‌పేట, అంబారిపేట, గొడిశెలపేట, పాతగూడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద ఇమామ్‌చే దివ్య ఖురాన్ గ్రంథంను పఠనం చేయించి, మహ్మద్ ప్రవక్త బోధనలనే ఆదర్శంగా సర్వలోక శాంతి చేకూరేలా సన్మార్గంలో జీవనం కొనసాగాలని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొని, ఖుర్బానీ పంచి వేడుకలు జరుపుకున్నట్లు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్ తెలిపారు.

# తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బోనగాని శంకరయ్య తాటి చెట్టు పై నుంచి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా, ప్రమాదవశాత్తు కాలు జారీ చెట్టుపై నుంచి కింద పడిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చూసిన తోటి గీత కార్మికులు హుటాహుటిన ముత్తారం ప్రభుత్వం ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా ప్రస్తుతం శంకరయ్య చికిత్స పొందుతున్నాడు. వెనుబొక్క విరిగి, కాళ్ళు, చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయని శంకరయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. శంకరయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



మండలంలోని తాడికల్, కేశవపట్నం, వివిధ గ్రామాలతో పాటు గురువారం ఘనంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను నిర్వహించారు. కేశవపట్నం గ్రామంలో జమాయ్ మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఖాజామైనుద్దీన్ మాట్లాడుతూ.... విశ్వాసానికి, కరుణ, ఐక్యత, నిరతీకి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మె మసీద్ కమిటీ ప్రెసిడెంట్ ఖాజామెయినుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ జాకీర్, సెక్రటరీ ఎండి. మోయిన్, ట్రెజరరీ ఎండి. జహంగీర్, కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీసాయిసచ్చరిత్ర పారాయణ మహాయజ్ఞం

కోరుట్ల, ప్రభాతవార్త



గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని రెండవ షిర్డీ గా ప్రసిద్ధి చెందిన శ్రీసాయిబాబా ఆలయంలో గురువారం నుండి జూలై 6వ తేది వరకు నిర్వహించే శ్రీసాయిసచ్చరిత్ర పారాయణం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సాయి మూలవిరాట్టుకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ సంద ర్భంగా అర్చకులు మాట్లాడుతూ సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తులచే సామూహిక లలిత సహస్రనామస్తోత్ర పారాయణం, విష్ణు సహస్రనామసో త్ర పారాయణం నిర్వహించబడుతుందని, ఇట్టి పారాయణంలో 54మందికిమాత్రమే అవకాశం ఉంటుందన్నారు. సుమారు 60మందికి పైగా పారాయణంలో పాల్గొనగా వారికి ఆలయ పక్షాన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్య, ఆలయ నిర్వాహకులు, అర్చకులు రమేష్‌శర్మ, వినయ్‌శర్మ, కిరణ్‌శర్మ, జగదీశ్వర్‌లతో పాటూ భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతంతో వద్ద ఈద్గా వద్ద, స్థానిక పలు మసీదుల్లో ముస్లీం సోదరులు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద మత పెద్దలు ప్రార్థనలు చేయగా, ముస్లీంలు ఒకరినొకరు అలాయిబులాయి చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లీంలు భక్తి శ్రద్ధలతో జరుపుకొని ఆనందంగా గడిపారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే పాల్గొని ముస్లీం సోదరులకు శుభాకాంక్షలుతెలిపారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనీల్, కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్‌లు వలువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ధరందీప్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న అలయన్స్ క్లబ్ కోరుట్ల పట్టణ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా గవర్నర్ డి.వేణుగోపాల్ తెలిపారు. వీరిలో అధ్యక్షునిగా పాటిల్ ధరందీప్, కార్యదర్శిగా గోనె శ్రీహరి, కోశాధికారిగా కటుకం మల్లికార్జున్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఇంటర్నేషనల్ అడ్వైజర్ కటుకం రాజేంద్రప్రసాద్, జిల్లా ఉప గవర్నర్లు కటుకం సురేందర్, కైలాస నాగేశ్వర్‌రావు, జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చింతకింది ప్రదీప్, జోన్ చైర్మెన్ కటుకం రాజశేఖర్‌లు అభినందించారు.

## గ్రూప్-4 పరీక్షలకు ప్రత్యేక బస్సులు

కోరుట్ల, ప్రభాతవార్త



జూలై 1వ తేదిన జరుగనున్న గ్రూప్-4 పరీక్షలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ప్రసూన్నలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుట్లలో గ్రూప్-4పరీక్షలకు గానూ 19సెంటర్‌లు ఉండడంతో కోరుట్ల బస్టాండ్ నుండి ఉదయం బయలుదేరిన పల్లె వెలుగు బస్సులు 9గంటల వరకు బస్టాండ్‌కు చేరుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. బస్టాండ్‌లో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమాచార కేంద్రంను ఏర్పాటు చేశామని, ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా బస్సులు నడుపబడునన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణీకులు, పరీక్షలు రాసే వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన పిల్లమరపు నరేష్ అనే వ్యక్తి అనారోగ్య కారణాల చేత స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. ఆయనను పరీక్షించిన వైద్యులు బీ-పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారు. విషయంలో తెలిసిన బీజేపీ 142వ బూత్ మాజీ అధ్యక్షుడు గడేల రాజు అనే వ్యక్తి స్పందించి రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన రాజును కుటుంబ సభ్యులు, రోగి బంధువులు, ఆస్పత్రి సిబ్బంది, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్‌గౌడ్, వంగరి గంగాధర్‌లు అభినందించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు


వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు తదితర గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను పురస్కరించుకుని తమ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వీణవంకలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ ఈద్గాల వద్ద ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రజలను మరోసారి మోసం చేసేందుకు మాయ మాటలు చెబుతున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ప్రజలను మరోసారి మోసం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాయమాటలు చెబుతున్నారని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అన్నారు. గోదావరిఖని మేదరబస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అమెరికాకు వెళ్లి అక్కడి పారిశ్రామిక వేత్తలతో, సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకులతో మాట్లాడి గోదావరిఖనికి ఐటి పార్కు తీసుకొస్తానని చెప్పడాన్ని ఆయన ఖండించారు. 5 సంవత్సరాల నుంచి ఐటి పార్కు అప్పుడు వస్తుంది... ఇప్పుడు వస్తుందని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి, చివరకు ఎన్నికలు వచ్చే టైంకు మరోసారి ఐటి పార్కు తీసుకొస్తానని చెప్పడాన్ని ఆయన మోసాన్ని బయట పెడుతుందని అన్నారు. ఎన్ని మోసాలు చేసిన రాబోయే ఎన్నికల్లో ఈసారి కోరుకంటి చందర్ గెలవరని, రామగుండం నియోజక వర్గంలో ఈసారి తెలంగాణ లేబర్ పార్టీ గెలుస్తుందని అన్నారు.




## గ్రూప్ - 4 అభ్యర్థులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సేవలు

మల్యాల, ప్రభాత వార్త:

జూలై 1న టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్ - 4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్ష కేంద్రాల వరకు ఆర్టీసీ బస్సు సేవలను అందిస్తున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నరసప్ప అన్నారు. ఆయన మల్యాల రూట్ లో పరిశీలనకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ... పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పట్టణ పరిసర ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రం వద్దకు ప్రత్యేకించి జగిత్యాల డిపో పరిధిలో ఆదనంగా పది బస్సులను నడిపేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా 40 మంది అభ్యర్థులు కలిసి ఒకేసారి పరీక్ష కేంద్రానికి వెళ్ళేవారు తమను సంప్రదిస్తే వారికి ప్రత్యేకించి ఏర్పాట్లు చేస్తామని కూడా డిఎం వెల్లడించారు.

## యుప్ టివి అధినేత ను కలిసిన బిజెపి నేతలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో గురువారం మహాజన్ సంపర్క్ లో భాగంగా వీణవంక మండల కేంద్రంలో యుప్ టివి అధినేత పారిశ్రామికవేత్త పాడి ఉదయనందన్ రెడ్డి ని కలిసి పిఎం నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన పై వివరించి పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**-- వ్యాపారులను కలిసిన బిజెపి నేతలు....**

మహజన సంపర్క్ యోజనలో భాగంగా గురువారం వీణవంక మండల కేంద్రంలో వీధి వ్యాపారులు, వాణిజ్య వేత్తలను కలిసి నరేంద్ర మోడీ 9 సంవ త్సరాల పాలనపై సువివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా నేత నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ గళం సాయిచంద్ కు నివాళులు అర్పించిన సాంస్కృతి సారథి ఛైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్:

తన గళంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి,తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ ప్రజానీకాన్ని తన పాట మాటతో చైతన్యవంతులను చేసి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషంచిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ అకాల మరణం చాలా బాధాకరమని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ కొనియాడారు. బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో కన్నుమూసిన సాయి చంద్ మృతదేహాన్ని గురువారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమారుతో కలిసి రసమయి సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ సాయి చంద్ మరణం యావత్‌తెలంగాణ రాష్ట్రానికి ,కళాకారులకు ఎంతో తీరని లోటు,ఆలోటును ఎవ్వరు తీర్చ లేరన్నారు.సాయి ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలని,ఆయన ఆశయ సాధనకు కళాకారులు కృషి చేయాలని రసమయి కోరారు.

జగిత్యాల వార్త

# స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో అందరూ భాగస్వాములు కావాలి

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం, పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటేనే గ్రామాలు,అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి అన్నారు.జగిత్యాల రూరల్ మండలంలో బుధవారం చల్‌గల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం విషయంలో గానీ,పచ్చదనం విషయంలో గానీ ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని,గ్రామ పంచాయతీ తరపున తడిచెత్త,పొడిచెత్త సేకరణ చేసి కంపోస్టు ఎరువులు తయారు చేయాలని,ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఇందుకోసం మహిళా సంఘాలు కృషి చేయాలని,ప్రతి మహిళా సంఘ సభ్య రాలు నిర్మించు కునే విధంగా గ్రామ ఐక్య సంఘాలు విఓఏలు కృషి చేయాలని,ఇంకా ప్రస్తుతం ఓటరు నమోదు కార్యక్రమం జరుగు తున్నందున 18 సంవత్సరాలు నిండిన, నిండబోతున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అందుకోసం అంగన్వాడీ టీచర్ల వద్ద ఫామ్-16 ద్వారా నమోదు చేసుకోవాలని అలాగే వికలాంగులు అయితే ఫామ్-8 ద్వారా నమోదు చేసుకోవాలని,ఇప్పుడు సీజినల్ వాధ్యులు ప్రబలే అవకాశం ఉన్నం దున ప్రజలకు పరిశుభ్రత పట్ల ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సర్పంచ్ ఎల్ల గంగానర్సు రాజన్న,ఉప సర్పంచ్ నాలువాల పద్మ తిరుపతి, సెర్ప్ ఎపియం వి.గంగాధర్, ఇజిఎస్ ఏపిఓ గంగలక్ష్మణ్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,సిసి పి.గంగారాం, వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు,విఓఏలు ఆశావర్కర్లు, మహిళ గ్రామ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారంకు మంత్రి హరీష్‌రావు హామీ

## జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

పెన్షనర్ల సమస్యల పరిష్యారంకు ఆర్థిక మంత్రి హరీష్‌రావు తమ తెలంగాణ పెన్షనర్స్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసిన రాష్ట్ర,జిల్లాల ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.బుధవారం మంత్రి హరీష్‌రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందించారు.రాష్ట్రంలో దాదాపు 3 లక్షల మంది పెన్షనర్లకు,9 లక్షల మంది కుటుంబ పెన్షనర్లకు ప్రయోజనం కల్పించేలా పిఆర్సీని ఏర్పాట్లు చేయాలని,గత పిఆర్సీ సిఫార్సు మేరకు ఆరోగ్య ట్రస్ట్‌ను నెలకొల్పాలని,వెల్‌నెస్ సెంటర్లు లేని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదురహిత వైద్య సేవలు అందించాలని,నెల నెలా మొదటి తేదినే పెన్షన్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయించాలని,ఇంకా రావాల్సిన డిఏలు రెండు సైతం విడుదల చేయాలని, ప్రత్యేక ప్రోత్సాహకం మంజూరు చేయాలని తదితర సమస్యలు పరిష్క రించాలని వచ్చేనెల ఒకటి నుంచి మధ్యంతర భృతి ఇవ్వాలని కోరా మన్నారు. వీలయి నంత త్వరలో సమస్యల పరిష్కారంకు హామీ ఇచ్చారని తెలిపారు.గత పిఆర్సీ సిఫార్సు మేరకు పెన్షనర్ల అంత్యక్రియల ఖర్చులు రూ.20 వేలు నుంచి రూ.30 వేలకు పెంచినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీతరావు,కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్,కోశాధికారి శ్రావణ్‌కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాములు, కరీంనగర్,జగిత్యాల జిల్లాల అధ్యక్షులు కేశవరెడ్డి, హరి అశోక్‌కుమార్,జిల్లాల కార్యదర్శులు లింగయ్య, బొల్లం విజయ్,గౌరిశెట్టి విశ్వనాథం, పిసి హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, బి.కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ సమస్యలపై భోగ శ్రావణికి వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



గల్ఫ్ దేశాలకు దళిత బహుజనులు ఎక్కువగా వలస వెళుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారిపట్ల వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నదని బిజెపి నాయకురాలు,జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ భోగ శ్రావణి అన్నారు.గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల బుధవారం భోగ శ్రావణిని కలిసి గల్ఫ్ కార్మికుల సమస్యల గురించి వినతిపత్రం సమర్పించారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో మంగళవారం ఉదయం 8.30 గంటలకు విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందింది.కరెంటు స్థంభం నుండి వైరు తెగి భూమిపై పడి ఉండడంతో అదే గ్రామంలోని అల్లంల రాయమల్లుకు చెందిన గేదే మేత మేస్తూ అటువైపుగా వెళ్లి ప్రమాదవశాత్తు వైరుకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది.సుమారుగా 65 వేలు విలువ గల గేదే మృతి చెందడంతో బాధితుడు బోరున విలపిస్తూ ప్రభుత్వం తరపున తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను వేడుకున్నాడు.

# జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

## పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జిల్లాలో ఇన్స్పెక్టర్లుగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు డిఎస్పీలుగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రాజు,శ్రీనివాస్‌లు బుధ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యా లయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌ను కలువగా పదోన్నతి పొందిన అధి కారులను అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు.పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.

# జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా తాజ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యాక్షునిగా మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తాజుద్దీన్‌ను నియమించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం తాజ్‌ను సన్మానించారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథనా నడిపించేందుకు కృషి చేయాలని తాజుద్దీన్‌కు సూచించిన ఎమ్మెల్యే.వారి వెంట ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఆనంద్‌రావు,వొళ్లం మల్లేషం,రాజ్‌కుమార్,జహంగీర్ ఉన్నారు.

# పాలకుర్తి తహశీల్దార్‌గా ఉమా శంకర్


*పాలకుర్తి, ప్రభాతవార్త.*



పాలకుర్తి తహశీల్దార్‌గా బుధవారం ఉమా శంకర్ బాధ్య తలను స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పని చేసిన జెరిపోతుల సునీత బదిలీ కావడంతో ఉమా శంకర్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది బాధ్యతలను స్వీక రించిన ఉమాశంకర్‌కు అభి నందనలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సాయిని సత్యనారాయణ

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకోగా, అధ్యక్షుడిగా సాయిని సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అయ్యోరి తిరుపతి,కోశాధికారిగా సిరుప రాజన్న, ఉపాధ్యాక్షులుగా జక్కు దేవేంధర్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సాయిని సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్ర మాలు చేపట్టే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా,స్థానిక బాధ్యులు కోదండరాం, మధుసూధనారెడ్డి,గట్టు రాజయ్య,భీమనాతి అశోక్,ఇందారపు రామకృష్ణ, జక్కు రవీంధర్,పిన్న శ్రీనివాస్,సంగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*

పట్టణంలోని నాల్గవ వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర వంజర సేవా సంఘం డైరెక్టర్ బొమ్మల శంకర్ బుక్స్, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. ఈ మేరకు బొమ్మల శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇట్టి స్కూల్ విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వంజర సేవా సంఘం డైరెక్టర్ బొమ్మల శంకర్, నల్ల వెంకటేశ్వర్లు, బి.శంకర్, లక్ష్మీపతి, లక్ష్మీనారాయణ, హెచ్ఎం లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌గా తాజ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యాక్షునిగా మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తాజుద్దీన్‌ను నియమించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం తాజ్‌ను సన్మానించారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథనా నడిపించేందుకు కృషి చేయాలని తాజుద్దీన్‌కు సూచించిన ఎమ్మెల్యే.వారి వెంట ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,బిఆర్ఎస్ పట్టణ నాయకులు ఆనంద్‌రావు,వొళ్లం మల్లేషం,రాజ్‌కుమార్,జహంగీర్ ఉన్నారు.

# పాల కేంద్రం చైర్‌పర్సన్‌గా మాయిని కవిత

చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత ్పత్తిదారరుల సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీలో ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు నూతనంగా ఇద్దరు ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ మద్దతుదారులు రత్నం అండాలు దశరథ, గోపగోని కవిత కృష్ణయ్యలు మాత్రమే నామినేషన్లు వేయగా ఆయా డైరెక్టర్ స్తానాలకు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన సంఘం చైర్‌పర్సన్ ఎన్నికల్లో ఆ సంఘం డైరెక్టర్లు మాయిని కవిత ఈశ్వరయ్యను చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాడి రైతులకు ప్రతి ఒక ్కరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో సత ్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కొయగూర నర్సింహ, దేవాలయ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకటరెడ్డి, వార్డు సభ్యులు గోపగోపి నర్సింహ, బుస్సు లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు బుస్సు భిక్షపతి, నాయకులు బత్తుల సత్తయ్యగౌడ్, అంతటి సత్తయ్య, బొడిగె రవీంద్, గోపగోని లింగస్వామి, బొడిగే ప్రభాకర్, బొడిగె సాయికుమార్‌గౌడ్, నమ్ముల అనిల్‌గౌడ్, రత్నం నాగరాజు, పంతంగి ప్రణయ్, నమ్ముల క్రాంతి, పైళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం

చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త



బక్రీద్ పర్వదినాన్ని చిట్యాల మండలంలోని ముస్లింలు అత్యంత ఘనంగా భక్తిశ్రద ్ధలతో గురువారం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే నూతన వస్త్రాలు ధరించి మసీదు, ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రవక్త మార్గము అనుసరనీయమని, పండుగ విశిష్టతను ఆధ్యాత్మిక ప్రవచనాలతో మత పెద్దలు భోధించారు. గ్రామాల్లోని ముస్లిం సోదరులంతా ఈద్గా, మసీదుల వద్దకు ఒకేసారి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆలిం గనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా గుండ్రాం పల్లి గ్రామంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ మోసీన్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగి బక్కశెట్టి, పంతంగి వెంకటేశంలు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దకాపర్తి గ్రామంలో ఈదా ్గ వద్ద డిసిసి నాయకులు, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కామినేని దుర్గాప్రసాద్‌లు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత ముస్లింలకు ఇళ్లకు వెళ్లి మాంసాహార వంటకాలతో విందు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహ్మద్ జహంగీర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ వాజిద్, గాలిబ్, యూసుఫ్, హన్నూ, ఉస్మాన్, మహ్మద్ ఖలీల్‌గౌస్, జమీల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యం

చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త



రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం బిజెపితోనే సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎలికట్టె గ్రామంలో మహాజన సంపర్ ్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాని ఆన చేపట్టారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రధానిగా నరేంద్ర మోదీ 9 ఏళ్ల కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున ్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి అందజేస్తూ ప్రజలకు వివరించారు. తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత ్వం ప్రజలను మోసం చేయడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత ్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందనా ంనరు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి సందీప్, లింగస్వామి, నకిరేకల్ ఎస్సీ మోర్చా కన్వీనర్ కోరబోయిఇన లింగస్వామి, నాయకులు గంజి గోవర్ధన్, రావుల వెంకన్న, ఈదుల పవన్, శ్రీనివాస్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ర మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త

ప్రజా కళాకారుడు, ప్రజా గాయకుడు సాయిచంద్ అకాల మరణంపై ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు జిట్ట నగేష్, తీవ్ర సంతాపం తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో తన ఆట, మాట, పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి, చైతన్యం రగిలించిన సాయిచంద్ మృతి కళారంగానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ ప్రస్థానంలో వారు పాడిన పాటలు ప్రజల నాలుకలలో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త

ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద పలు పార్టీల నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ రవి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, సిపిఎం జిల్లా నాయకులు జిట్టా నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు జగిని భిక్షంరెడ్డి తదితరులు ఉన్నారు.



## సాయి చందుకు ఘన నివాళులు

చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారులడు, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్‌కు నివాళులు అర్పించారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, రూపని రామచంద్రం, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, జిట్ట భిక్షం, జిట్ట శేఖర్, బుగ్గ రాములు, ఎస్‌కె అక్రమ్, కొండకొంది వెంకటరెడ్డి, పాల భిక్షం, సల్ల రాజు, అల్లే శ్రీహరి, నూనె శ్రీకాంత్, గాలి ఆంజనేయులు, బెల్లం ప్రవీణ్, ఎల్లంల వీర య్య, కడారి దేవేందర్, మైనంపాటి భాస్కర్‌రెడ్డి, మైల పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త



తెలంగాణ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ 69వ జన్మదిన వేడుకలను చిట్యాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేపూరి మధుసూదన్ ఆధ్వర్య ంలో కనకదుర్గ సెంటర్‌లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల రాంబాబు, ఇటుకల రాకేష్, మీసాల అశోక్, ఆదిమల్ల నవీన్, సాగర్ల వెంకటేష్, కన్నబోయిన శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదని తెలిసి.... అండగా నిలిచి

చిట్యాల రూరల్, జూన్ 29 ప్రభాతవార్త



తోటి మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలుసుకుని బాల్య స్నేహితులు అండగా నిలిచారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బెలిజ అరుణ్‌కుమార్ సతీమణి బెలిజ మమత ఇటీవల మృతి చెందారు. మి త్రుడు అరుణ్ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి చదివిన తన తోటి మిత్రులు అందరూ కలిసి సేకరించిన రూ. 50 వేలు నగదును ఆయన కుమార్తె పేరిట పోస్టు తపాలా శాఖలో ఫిక్స్‌డ్ చేశారు. ఈ డిపాజిట్ పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం పాకాల లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి, గంగాపురం రాము, రాచమల్ల శ్రీనివాస్, కొయ్యాడి సత్యనారాయణ, సాగర్ల వెంకన్న, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ అజాద్ పై కాల్పులను ఖండిస్తున్నాం..

## -రాజన్న సిరిసిల్ల జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్

కోనరావుపేట,ప్రభాతవార్త

భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ అజాద్ పై సంఘ విద్రోహశక్తులు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజనుల ఐక్యత కోసం, వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న చంద్రశేఖర్ ఆజాద్ పై ఇలాంటి ఘాతుకాలకు పాల్పడడం సరికాదన్నారు. న్యాయవాదిగా పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తూనే, బడుగు, బలహీన వర్గాల పిల్లల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉచితంగా విద్యను అందిస్తున్నాడని అన్నారు. అలాంటి వ్యక్తి పై



కొందరు వ్యక్తులు సహార్‌నగర్ కాల్పులు జరపడం సిగ్గుమాలిన చర్య అన్నారు. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. వెంటనే కాల్పులు జరిపిన వ్యక్తులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంతయ్య, జాషువ, అరుణ్, విజయ్,శేఖర్, ప్రదీప్,రాజు, మహేశ్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకదశి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో ఘనంగా ఏకదశి సందర్భంగా పాండురంగా అలయం,పలు అలయలో భక్తుల రద్ధితో కిటాకిటాలడాయి.అలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురంగా అలయంలో మాజి కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

### - ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం వేములవాడలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈదుల్ జుహా ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. తెల్లవారుజామున పవిత్ర స్నానాలు ఆచరించిన ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఉదయం ఏడు గంటలకు ఈద్గాకు వెళ్లారు. 8 గంటలకు బక్రీద్ పర్వదిన ప్రత్యేక నమాజ్‌ను ఇమాం నాజీమ్ రజా చదివి వినిపించారు. ఖుద్బా పఠనం నిర్వహించి దువా కార్యక్రమాన్ని కొనసాగించారు. బక్రీదు పండుగ పర్వదినంలో ప్రత్యేకమైన ఖుర్బానీ విధివిధానాల గురించి ఇమామ్ బోధించారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతి వాతావరణం నెలకొనాలని, భారతదేశంలో సోదర భావం కొనసాగాలని దువా చేశారు. మానవ జాతి ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. బక్రీదు వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం కమిటీ పట్టణ అధ్యక్షుడు అక్రమ్ పాషా మాట్లాడుతూ బక్రీదు వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన శాసన సభ్యులు రమేష్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేష్, డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, సెస్ సిబ్బందికి, పురపాలక సభ్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, టీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషాతో పాటు మత పెద్దలు, విలేకరులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో బక్రీద్ వేడుకలు ముస్లి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం బక్రీద్ సందర్భంగా ముస్లీం సోదరులు ఈదగ్గల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మసీదల వద్దకు వెళ్లి ప్రత్యేక పార్ధనలు చేశారు. ముసీం సోదరులు కుర్బని జరుపుకున్నారు.ముస్లీం సోదరులు శుభాకంక్షాలు తెలుపుకున్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈదుల్ జుహా బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి, మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బక్రీద్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకుని మైనార్టీ సహోదరులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒక్కరినొక్కరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అజ్మతుల్లా హుస్సేనీలతో పాటు పలువురు మైనార్టీ సహోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి, తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని పలు గ్రామాలలో మహిళలు భక్తిశ్రద్దలతో ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామాలలో తొలి ఏకాదశి వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకుని ఆలయాలలో పూజలు నిర్వహించి ఉపవాస దీక్షలు చేశారు.

## చందుర్తి మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ముసిల ం సోదరులు ఉదయాన్నే మసీదుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు(నమాజ్) చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ ముగిసిన తర్వాత బక్రీదు పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ముస్లిం పెద్దలు తెలిపారు. ఆ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్, సలీం, అజీమ్, పాషా తదితరులు పాల్గొన్నారు.




## రామగిరి లో ఘనంగా బక్రీద్ పండగ

### -మసీదుల్లో ముస్లీంల ప్రార్థనలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండగను ఎంతో వైభవంగా ఘనంగా జరుపుకున్నారు.బక్రీద్ పండగ సంధర్భంగా మసీదులను పెయింటింగ్స్,లైటింగ్స్ తో ముస్తాబు చేశారు.సెంటినరీ కాలని సాలేహనగర్ లోని ఈద్గా లో ముస్లీం మత పెద్దల సమక్షంలో భక్తి శ్రద్దలతో ప్రార్ధనలు చేశారు.ఈ సంధర్భంగా ముస్లీం మత పెద్దలు మాట్లాడుతూ ముస్లీం సోదరుల త్యాగనీరతిని,ధర్మ నిబద్దతను,దైవ భక్తినీ చాటే పండగా బక్రీద్ అని అన్నారు.మనకు కలిగిన దానిని సాటివారితో కలిసి పంచుకోవాలని చెప్పే గొప్ప మానవతా వాదాన్ని చాటే బక్రీద్ పండగను భక్తి ప్రవత్తులతో జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.మండలంలోని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్,మసీద్ కమిటీ అద్యక్షులు చాంద్ పాషా,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి.జాఫర్,ముజాహిద్ బాబా,ఎండి సలీం,ముజిబ్, ఎండి.అలీం పాషా,ఆరిఫ్ పాషా,అబ్రార్,షఫి పాల్గొన్నారు.

## స్వగ్రామం చేరిన గల్ఫ్ మృత దేహం..

### -ధర్మారంలో విషాదం

కోనరావుపేట,ప్రభాతవార్త





ఉపాధి నిమిత్తం వెళ్లిన వలస జీవి గుండెపోటుతో గల్ఫ్‌లో మృతి చెందగా, గురువారం స్వగ్రామానికి మృతదేహానికి తీసుకవచ్చారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మైలారం నర్సయ్య(41)అనే వ్యక్తి ఈ నెల 26న బెహ్రాయిన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. నర్సయ్య గత కొన్నేళ్లుగా వలస వెళ్లి, తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో స్వగ్రామానికి వచ్చి ఈ నెల 5న తిరిగి బెహ్రాయిన్ వెళ్లిలో డ్యూటీలో చేరాడు. ఎప్పటిలాగా డ్యూటీకి వెళ్లిన నర్సయ్యకు గుండెపోటుతో అక్కడే మృతి చెందాడు. ఈ విషయమై కుటుంబ సభ్యులకు స్నేహితులు సమాచారం అందించారు. దీంతో నర్సయ్య మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకవచ్చేందుకు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకవెళ్లి, విదేశాంగశాఖ అధికారులతో అక్కడి ఎంబసీతో మాట్లాడారు. త్వరగా నర్సయ్య మృత దేహం ఇంటికి తీసుకరావడంలో కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషి చేయగా, ఎయిర్ పోర్టు నుంచి ఇంటికి మృత దేహం తీసుకరావడానికి ప్రభుత్వం తరుపున అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. మృతదేహం ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు శవపెటిక మీద పడి రోధిస్తున్న తీరును పలువురిని కంట తడి పెట్టించింది. మృతునికి భార్య,కూతురు, కొడుకులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని అదుకోవాలని సర్పంచ్ గున్నాల అరుణ కోరారు.


# సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల ఆదాయ పన్నును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1లో గురువారం జరిగిన బిఎంఎస్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దేశ, రాష్ట్ర అవసరాలకు జాతీయ సంపదను తీసేందుకు సింగరేణి కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భూగర్భంలోకి వెళ్లి వచ్చే వరకు గ్యారెంటీ లేని బతకులతో జాతీయ సంపదను తీస్తున్న సింగరేణి కార్మికులు సంస్థ ద్వారా ప్రతీ సంవత్సరం వచ్చిన టర్నోవర్ నుంచి పన్నుల రూపేనా వేలాది కోట్ల రూపాయలు సింగరేని సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తుందని, సింగరేణి నిధులతో ఇతర ప్రాంతాలను అభివృద్ది చేసేందుకు అత్యధికంగా దేశ, రాష్ట్ర ఆర్థిక వనరులు కల్పిస్తున్న సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత వ్వమే ఆదాయ పన్ను చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మారు పేర్ల మార్పిడి ఎన్నికలకు ముందు ఆ హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గడిచిన కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్మికులను నిరాశ, నిస్పృహాలకు గురి చేస్తుందని, దీంఓత పారిశ్రామిక అశాంతి కలిగే అవకాశముందని, వెంటనే హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు పున్నమినేని వేణుగోపాల్ రావు, మాదాసు రవీందర్, మామిడి స్వామి, రాజ మహేందర్, బండారి శ్యాంసుందర్, చెన్నూరి రమేష్ తదితరులున్నారు.

# ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**- సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్**




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రానున్న వర్షాకాలం నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సూచించారు. సింరగేణని ఆర్జీ 2 ఏరియాను ఆయన గురువారం సందర్శించారు. ముందుగా జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో జిఎం ఎ.మనోహర్‌తో సమావేశమై ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలపై చర్చించారు. గుత్తేదారు ఓబి తొలగింపు వివరాలు, రాబోయే వర్షాల వల్ల నీటి ప్రవాహం బయటకు పంపించడం, వరద కాలువల పునరుద్ధరణ, వర్షాల వల్ల బొగ్గు రవాణాకు ఇబ్బంది కలగకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయడం, వర్షా కాలంలో బొగ్గు రవాణా చేయడం, నిల్వ సామర్థ్యం పెంచుకోవడం, బొగ్గు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సమయాభావం లేకుండా అందించే విధంగా పలు సూచనలు చేశారు. ఏరియా జిఎం ఎ.మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సర్వే అధికారి నర్సింగ రావు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

# స్వచ్ఛత పక్వాడ లో భాగంగా మొక్కలు నాటిన జీఎం ఆర్జీ 3



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి స్వచ్ఛత పక్వాడ 2023 లో భాగంగా బుధవారము రోజు ఆర్జీ 3 ఏరియా సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమాదేవి స్టేడియంలో జీఎం ఆర్జీ 3 ఏరియా ఎన్.సుధాకర్ రావు చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సీనియర్ అదికారులు,గుర్తింపు సంఘం నాయకులు,సీఎంఏఐ అధికార ప్రతినిధుల సమక్షంలో ప్రారంబించి సుమారు 200 మొక్కలు నాటారు.ఈ సంధర్భంగా జీఎం మాట్లాడుతూ సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ ఐఎఎస్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ,వాతావరణ సమతుల్యత,జీవావరణ వ్యవస్థను సింగరేణి పరిసర ప్రాంతాల్లో స్తాపించడంలో భాగంగా ఖాళీ స్థలాలు,ఓబి డంపులు,రహదారుల వెంట మొక్కలు నాటి సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ హరితహారంలో భాగంగా అనేక మొక్కలు నాటి సింగరేణిని హరిత సింగరేణిగా మారుస్తూ సింగరేణి పరిసర ప్రాంతాల్లో పచ్చటి వనాలను పార్కులను ఏర్పాటు చేసి హరితహారంగా మార్చడంలో అందరు కూడా భాగస్వాములం కావడం గర్వకారణం అని అన్నారు.తెలంగాణకు హరితహారంలో గత 8 విడతలలో భాగంగా సింగరేణి నందు సుమారు 5600 హెక్టార్లలో ఐదు కోట్లకు పైచిలుకు మొక్కలను నాటి పరిసర ప్రభావిత గ్రామాలకు మొక్కలను సరఫరా చేసి సింగరేణి చుట్టుప్రక్కల కూడా హరితవనాలు పెంపొందించడంలో ముఖ్య భూమికను పోషిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం డి.బైద్య,గౌతం శంకరయ్య,అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు,ఫైనాన్స్ ఏజిఎం శ్రీనివాసులు,ఏరియా రక్షణ అధికారి సిహెచ్.వెంకటరమణ,డిజీఎంఐఈ కె.చంద్రశేఖర్,పర్స నల్ డీజిఎం విలాస్ శ్రీనివాస్ పోద్దార్,డిజీఎం ఫారెస్ట్ బి.కర్ణ,సివిల్ డిజీఎం పద్మరాజు,పర్చేస్ డిజీఎం పి.డి.సుధాకర్,ఇంచార్జ్ పర్యావరణ అధికారి బి.వి.సత్యనారాయణ,డిప్యూటి మేనేజర్ ఐటి ఆర్.రాజేశ్వరి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గాయకుడు సాయిచంద్ అంతిమ యాత్రలో పాల్గొన్న ఈటల.. పాడి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ సాధన ప్రత్యేక పోరాటంలో ఉస్మానియా యూనివర్సిటి నుండి రచయితగా, గాయకుడిగా, ఉద్యమాన్ని తన ఆట,పాటలో ఉద్రూతలు ఊగించిన తెలంగాణ గానం శ్రీ వేద సాయిచంద్ (39) మృతితో హుజురాబాద్ నియోజకవర్గం ఒక్కసారిగా దు:ఖ సాగరంలో మునిగిపోయింది. 20సంవత్సరాల పాటు హుజురాబాద్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక సదస్సుల్లో 2021 ఉప ఎన్నికలో జమ్మికుంటలో మూడు మాసాల పాటు తిష్టవేసి గ్రామాలలో తెలంగాణ ఆట, పాటలను ఆపాల గోపాలాన్ని ప్రజలకు చవిచూపించారు. సాయిచంద్ మృతి చెందడంతో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి, బిఆర్ఎస్ ప్రత్యర్థులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, విప్ పాడి కౌశిక్‌రెడ్డిలు సాయిచంద్ అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. సాయిచంద్‌తో ఈటల రాజేందర్‌కు హుజురాబాద్ నియోజకవర్గానికి ఉన్న బంధాలను, అనుబంధాలను ఈటల రాజేందర్ నెమరువేసుకుని కన్నీంటి పర్యాంతమయ్యారు. బిఆర్ఎస్‌తో రెండు సంవత్సరాల అనుభవం ఉన్న విప్ కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల స ంస్థ చైర్మన్‌గా, కళాకారునిగా సాయిచంద్ కౌశిక్‌రెడ్డికి తక్కువ కాలం పరిచయం అయిన అధికార పార్టీకి చెందిన వారు కావడంతో వారి బంధం దృడమైనది. హుజురాబాద్ ప్రాంతం నుండి సాయిచంద్ అంతిమయాత్రలో పాల్గొని కడసారి చూపు చూసేందుకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి కళాకారులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎదిఏమైనప్పటికి హుజురాబాద్, జమ్మికుంటకు సాయిచంద్‌కు విడదీయరాని బంధం ఉంది. సాయిచంద్ మరణవార్త హుజురాబాద్ ప్రాంతంలో పండుగపూట దు:ఖాన్ని నింపింది.

# పోడు భూముల పోరాటానికి పట్టాలు

**- ఏడు గ్రామాల్లో లబ్ధిదారులకు పట్టాల పంపిణీకి సర్వం సిద్ధం**

**- తీరనున్న ఏళ్ల కల - హార్షం వ్యక్తం చేస్తున్న అర్హులు**

**- ఎమ్మెల్యే రమేష్‌బాబు చేతుల మీదుగా పట్టాల అందజేత**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి పోడు భూముల కోసం పోరుబాట పట్టిన అర్హులకు ఏట్టకేలకు పట్టాలు అందనున్నాయి. పోడు భూములు చదును చేసిన సమయాల్లో పోలీసుల,ఫారెస్ట్ అధికారులు పెట్టిన కేసులు ఓర్చుకోని, ఇబ్బందుల పాలైనప్పటికి, వారి పోరుబాటను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే పట్టాలను అందజేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోడు భూముల లబ్ధిదారులు ఏళ్ల కొద్ది పట్టాలు పొందేందుకు కన్న కలలు మరి కొద్ది రోజుల్లో తీరడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయింది. మెట్టప్రాంతం కావడంతో గుంట భూమి లేని వారు పోడు భూములు చదును చేసుకోని వ్యవసాయం చేసుకుంటూ, తమ కుటుంబానికి సాకుతున్నారు. ఈ నేపథ్యంలో పోడు భూముల అర్హులను గుర్తించిన, అధికారులు త్వరలోనే వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేయనున్నారు. కోనరావుపేట మండలం ఏడు గ్రామాల్లో పోడు భూముల లబ్ధిదారులకు పట్టాలను అందజేయనున్నారు. అందులో భాగంగా ఆజ్మీర తండాలో 55 మందికి పోడు భూములు అందజేయనుండగా, మరో 11 మంది దరఖాస్తుదారులకు రెండో విడుతలో అందజేయనున్నారు. గోవిందరావుపేట తండాలో 85 మంది పోడు పట్టాలు ఇవ్వగా, మరో 49 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.జై సేవాలాల్ ఊరు తండాలో 66 మందికి పట్టాలు, మరో 30 దరఖాస్తులు పెండింగ్, జై సేవాలాల్ భూక్యరెడ్డి తండాలో 40 మంది అర్హులకు పట్టాలు రాగా,మరో 39 పెండింగ్‌లో ఉన్నాయి. కమ్మరిపేట తండాలో 52 పట్టాలు రాగా, 1 దరఖాస్తు పెండింగ్‌లో ఉండగా, కోనరావుపేటలో 3 మందికి, వట్టిమల్లలో 5 మందికి పోడు భూముల పట్టాలు అందుకోనున్నారు. కాగా వట్టిమల్లలోనే ఎక్కువగా పోడు భూములు వస్తాయని ఆశపడ్డా వారికి నిరాశే మిగిలింది. అదేవిధంగా మరిమడ్ల గ్రామంలో కూడా గత కొద్ది రోజులుగా పోడు భూముల కోసం దళితులు పోరాటం చేశారు. కానీ గ్రామానికి చెందిన ఒక్కరికి కూడా పోడు భూమి పట్టా రాకపోవడం పై అర్హులు ఆందోళన చెందుతున్నారు. పోడు భూముల అర్హుల ఎంపిక, గ్రామంలోనే గ్రామ సభలు నిర్వహించి, అధికారులు అందరి సమక్షంలోనే పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక సమయంలో కొంత ఆందోళనకు దిగిన కొందరు, వాటి ఆందోళనలను పరిగణలోకి తీసుకోని అధికారులు ఏట్టకేలకు పోడు భూముల పట్టాల పంపిణికి చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలో త్వరలోనే ఐటీశాఖ మంత్రి కేటీఆర్, వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు కార్యక్రమం నిర్వహించి. పట్టాలు పంపిణీ చేసేలా కార్యచరణ అధికారులు చేపడుతున్నారు.

### అర్హులందరికీ పోడు భూముల పట్టాలిస్తాం..

**- చెన్నమనేని రమేష్‌బాబు, ఎమ్మెల్యే వేములవాడ**



ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కేలవం సీఎం కేసీఆర్ ముందుంటారు. అందులో భాగంగా పోడు భూముల లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చి, మాట నిలబెట్టుకున్నారు. మొదటి విడతగా కొందరికి పట్టాలు అందజేస్తామని, మిగితావి రెండో విడుతలో పట్టాలు ఇస్తాం. ఎవరు కూడా ఆందోళన చెందవద్దు.ప్రజల సమస్యల పరిష్కరించడంలో ఎప్పటికి ముందుకు ఉంటా.

### హామీలు నిలబెట్టుకునే ప్రభుత్వం..

**-మల్యాల దేవయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోనరావుపేట**



ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకునేది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమే. త్వరలోనే మండలంలోని ఏడు గ్రామాల్లో లబ్ధిదారులకు పోడు పట్టాలను అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.మొదటి విడుత రాని వారికి రెండో విడుత పట్టాలు వచ్చేలా కృషి చేస్తాం. పట్టాల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబకు కృతజ్ఞతలు.

# బీరప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశపురంలో హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి సందర్భంగా గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకాల రమేష్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, గుంటి సామ్రాజ్యం, ఒగ్గు రమేష్, కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**పెగడపల్లి, ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు, బతికపల్లి, ఎల్లాపూర్. ఐత్‌పల్లి, సుద్దపల్లి వివిధ గ్రామాలలో ముస్లీం సోదరులు గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నమాజ్ చేసి అల్లా దివెనలతో రాష్ట్రం, దేశం సుబిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ షకీల్, మాజీ కో అప్షన్ సభ్యులు జానీ పాష, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# సుపరిపాలనకు నిలువుటద్దంలా 9 ఏళ్ల బీజేపీ మోడీ ప్రభుత్వం

**- బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** దేశంలో సుపరిపాలనకు నిలువుటద్దంలా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన కొనసాగిందని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిడ్డి శ్రీనివాస్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కరీంనగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే మైదాన ప్రాంగణంలో 9 ఏళ్ల బీజేపీ ప్రభుత్వ పనితీరును వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో వాకర్స్ ను కలిసి మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన గురించి సమగ్రంగా వివరించి, కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ ఓబీసీ మోర్చా కార్యదర్శి పబ్బల ఆంజనేయులు, పశ్చిమ జోన్ కార్యవర్గ సభ్యుడు క్రరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తొలి ఏకాదశి పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 19వ వార్డులో మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం వార్డులో సిసి రోడ్లు,పలు అభివృద్ధి పనులను పరిశీలించి,ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో కంటే 5 రేట్లు నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని,హిందూ ధర్మ పరిరక్షణ,అన్ని మతాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి మతాన్ని గౌరవిస్తూ సిఎం అభివృద్ధి చేస్తున్నారన్నారు.జగిత్యాల పట్టణంలో అన్ని ఆలయాలకు ,మజీద్‌లకు నిధులు మంజూరు చేయడం ఒక చరిత్ర అని అన్నారు.18 కోట్లతో మంచినీళ్ల బావి నుండి చల్‌గల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్యులు అందుబాటులో ఉన్నారని గతంలో 20 మంది వైద్యులు ఉంటే నేడు 120 మంది వైద్యులు అందుబాటులో ఉన్నారని,సిటి స్కాన్,రేడియాలజీ ల్యాబ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు.జగిత్యాల పట్టణంలో 14 జోన్లలో 120 సర్వే నంబర్లను జోన్ల మార్పు చేయడం జరిగిందని అన్నారు.300 కోట్లతో 4500 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం,200 కోట్లతో మెడికల్ కాలేజ్ పనులు జరుగుతున్నాయని అన్నారు.11 కోట్లతో మెడికల్ కళాశాల చుట్టూ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు.మిషన్ భగీరథ కార్యక్రమంలో పట్టణంలో 36 కోట్లతో 18 ట్యాంక్‌లు నిర్మాణం ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముస్కు నారాయణరెడ్డి, క్యాదసు నవీన్,కూతురు రాజేష్,చుక్క నవీన్,బోడ్ల జగదీష్, శివకేసరి బాబు, నాయకులు నమిండ్ల శ్రీనివాస్,రంగు మహేష్, రామకృష్ణ, బండారి రాజ్‌కుమార్,కూతురు శేఖర్,రాజన్న,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ అలిశెట్టి వేణు,పట్టణ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ రావు,డిఈ రాజేశ్వర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ కృషి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఓసిపి 5 సమీపంలోని ఈద్గాలలో వేర్వేరుగా స్థానిక ఏర్పాటు చేసిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, అనంతరం ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు క్రమశిక్షణకు, నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తారని అన్నారు. ఖురాన్‌లో చెప్పిన విధంగా చెడు వ్యసనాలకు ముస్లింలు దూరంగా ఉండటం సంతోషకరమని అన్నారు. ముస్లిం పిల్లలు తమ తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవిస్తూ, వారి సూచనలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బక్రీద్ పండుగ త్యాగానికి, సహనానికి ప్రతీ రూపంగా నిలుస్తుందని అన్నారు. ఖురాన్ చూపించిన మార్గంలోనే ప్రతీ ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు పెంట రాజేష్, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ రఫీక్, నాయకులుజాహెద్ పాషా, మునవర్, మీర్ ఫయాజ్ అలీ, సిరాజుద్దీన్, హఫీజ్, రబ్బానీ, షఫీ, సర్వర్, షరీఫ్ తదితరులున్నారు.

# మత సామరస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినం

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** త్యాగం, ప్రేమ, కరుణ, మత సామరస్యానికి నిదర్శనం బక్రీద్ పర్వదినమని, ప్రతీ ఒక్క ముస్లిం సోదరుడు కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా రామగుండం నియోజక వర్గంలోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి, రామగుండం, ఫోర్ ఇంక్లయిన్ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా ఈ పండుగ చేసుకుంటారని, మతాలకు అతీతంగా ప్రజలంతా ప్రేమానురాగాలతో జీవించాలని, మత వేరైనా మానవులమంతా ఒక్కటేనని, ప్రతీ పండుగ మనకు గుర్తు చేస్తుందని అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని ప్రతీ ముస్లిం సోదరుడు ఆనందంగా జరుపుకునే విధంగా అల్లా అనుగ్రహించాలని రాజ్‌ఠాకూర్ ఆకాంక్షించారు. ఆయన వెంట కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, నాయకులు ఫక్రుద్దీన్ ఉన్నారు.



# కరీంనగర్ వార్త

# గ్రూప్-4 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

**- గ్రూప్-4 వ్రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- జిల్లాలో మొత్తం 73 పరీక్ష కేంద్రాలు - జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్సీ గ్రూప్-4 రాత పరీక్షకు సంబంధించి జిల్లాలో మొత్తం 73 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్‌నెట్ సెంటర్స్,చుట్టు ప్రక్కల లౌడ్ స్పీకర్లు,మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడవద్దని ఎస్పీ తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు పరీక్షా సమయాని కంటే 2 గంటల ముందే కేంద్రానికి చేరుకోవాలని,మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

**జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వివరాలు..**

మెట్‌పల్లి-11, కోరుట్ల-20, రాయికల్-04, జగిత్యాల టౌన్-27, జగిత్యాల రూరల్-07, మల్యాల-02, కొడిమ్యాల-01, గొల్లపల్లి-01, మొత్తం=73 పరీక్ష కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది.

**టిఎస్‌పిఎస్సీ గ్రూప్-4 పరీక్ష వ్రాసే అభ్యర్థులకు సూచనలు..:** పరీక్షల సమయాలు పేపర్-1 సమయం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు,పేపర్-2 మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడుతుంది.చివరి నిమిషంలో వచ్చి ఇబ్బంది పడకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు.పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు,సెల్‌ఫోన్లు,స్మార్ట్ ఫోన్లు,వాచ్లు,క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు.చెప్పులు మాత్రమే వేసుకొని రావాలి.షూ వేసుకొని పరీక్షా కేంద్రానికి రావద్దు.అభ్యర్థులను మెటల్ డిటెక్టివ్ ద్వారా పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి పంపించడం జరుగుతుంది.

# పేద ప్రజల అభ్యున్నతే నరేంద్ర మోడీ లక్ష్యం

**- ప్రతి ఇంటికి నరేంద్ర మోదీ పథకాలు తీసుకెళ్ళాలి**

**- పేద ప్రజల కోసం మోడీ ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు**

**- అల్పకాలిక విస్తారక్ రాధాకిషన్ (తమిళనాడు)**

**జమ్మికుంట, ప్రభాత వార్త** పేద ప్రజల అభ్యున్నతే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని అల్పకాలిక విస్తారక్ రాధాకిషన్ (తమిళనాడు) అన్నారు. బిజెపి జమ్మికుంట పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరిగింది. ముఖ్య అతిధిగా తమిళనాడుకు చెందిన అల్పకాలిక విస్తారక్ రాధాకిషన్ (తమిళనాడు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఒక్క అవినీతి మరక లేకుండా దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే గొప్పఅభివృద్ధి చెందిన దేశంగా గుర్తించబడిందని, ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీ పరిపాలన కొనియాడుతున్నారని, కాని ఇక్కడి ప్రతిపక్షాలు నరేంద్ర మోడీ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ.... ప్రతి కార్యకర్త వారి బూత్‌లలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను తెలిపే కరపత్రం ప్రతి ఇంటికి చేరవేసి, నరేంద్ర మోడీ పథకాలను వారికి తెలియజేసి రాబోయే రోజుల్లో బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరాలని సూచించారు. అల్పకాలిక విస్తారక్ రాధాకిషన్ (తమిళనాడు), బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేషం, జిల్లా కార్యవర్గ సభ్యులు కోరే రవీందర్, దళిత మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, స్వామి, స్వరూప, గణేష్, ఠాగూర్ రాకేష్, రాజు, నాగేష్, రవి కుమార్, నిరూప రాణి, రవి, రామ్, శ్రీనివాస్, రామస్వామి, నవీన్, జగన్, మహేందర్, అన్నపూర్ణ, లక్ష్మి, భాగ్య, స్వరూప, శరత్, తిరుపతి, కృష్ణ, శ్రీకాంత్, హరీష్ పాల్గొన్నారు.



# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో సబ్ రిజిస్ట్రార్ తగదు

**- సెల్లార్ లేదా మూడవ అంతస్తులో పరిశీలించాలి - హెచ్‌ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు అభ్యంతరం**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖని నడిబొడ్డులో ప్రధాన మార్కెట్‌గా చిరు వ్యాపారులతో వర్ధిల్లిన ప్రదేశాన్ని కేంద్ర ప్రభుత్వ పట్టణీకరణ నిధులు మంజూరు అయ్యాయనే నెపంతో 18 సంవత్సరాల క్రితం నిర్దాక్షిణ్యంగా ఖాళీ చేయించి, ఐడీఎస్ ఎంటి (ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియమ్ టౌన్స్) కాంప్లెక్స్ పేరుతో సెల్లార్, రెండస్తులతో 78 షాపులను నిర్మించారు. వ్యాపారాలను చేసుకునేందుకు దుకాణాదారుల నుంచి అనేక మార్లు బల్దియా వారు బహిరంగ వేలం, ప్రకటన చేసినా కూడా గత పది సంవత్సరాలుగా ఏ వ్యాపారీ ఆసక్తి చూపకపోవడంతో నిరుపయోగంగా పడి ఉన్నదని, వ్యాపారస్తులు డిమాండ్ల అయిన సరైన పార్కింగ్ లేకపోవడం, అగ్ని ప్రమాదం జరిగితే ఫైరింజన్ తిరిగే వెసులు బాటు లేదనే నెపంతో వ్యాపారస్తులు, దుఖానాలు తీసుకుసేందుకు ఆసక్తి చూపలేదు. ఈ సమస్యలను పరిష్కరించి, షాపింగ్ కాంప్లెక్స్‌ను ఉపయోగంలోకి తీసుకురావాల్సింది పోయి, ప్రభుత్వ కార్యాలయాలైన సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కోసం కేటాయించాలనుకోవడం సరైంది కాదని హెచ్‌ఎంఎస్ కార్మిక నాయకులు తోట వేణు ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయ్యాలటి అనుకుంటే గోదావరిఖనిలో ఖాళీ అయిన పలు సింగరేణికి చెందిన కట్టడాలు చాలా ఉన్నాయని ఆయన సూచించారు. ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాదారులతో నిండి వృద్ధిలోకి తేవాల్సిందిపోయి, ఇలా కార్యాలయాల ఏర్పాటు పేరుతో ఇంత పెద్ద వాణిజ్య సముదాయాన్ని నిర్వీర్యం చేయడం తగదని అన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో 78 షాపులకు గాను 31 షాపులలో షెడ్యూల్ కులాల వారికి 12 షాపులు, షెడ్యూల్డ్ తెగల వారికి 5 షాపులు, వికలాంగులకు 2 షాపులు, మంగలి మరియు రజక సొసైటీ వారికి 4 షాపులు, చివరగా డ్వాక్రా గ్రూప్ మహిళలకు 8 షాపులు మొత్తంగా 31 షాపుల రిజర్వేషన్ నష్టపోయి బడుగు, బలహీన వర్గాలకు తీరని నష్టంమ వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒక వేళ అంతలా షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి తేవాలనుకుంటే మూడవ అంతస్తు నిర్మాణం పూర్తి చేసి లిఫ్ట్ ఏర్పాటు చేసి అక్కడ ఏర్పాటు చేయాలని, లేదా పార్కింగ్ సెల్లార్‌లో ఒక వైపు స్థలం కూడా కార్యాలయానికి అనువుగా ఉంటుందని తెలిపారు. కొత్త మున్సిపల్ ఆఫీస్ నందు కూడా కొన్ని గదులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్వహణకు అనువుగా ఉన్నాయని, వాటిని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దృష్టి కోణంలో ఆలోచించకుండా ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్మించిన గదులలో ఏ ఒక్క గదిని కూడా డిస్టర్బ్ చేయకుండా ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారించాలని తోట వేణు కోరారు. ఇంకా రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనుమతి లభించకుండానే షాపింగ్ కాంప్లెక్‌లోనే రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు అని ఏర్పాటు చేస్తున్నామని వార్తలు రావడం దురదృష్టకరమని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభ్యర్థన మేరకు రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మెమో నెంబర్ 135 79/11/2023 తేదీ 30.05.2023 లేఖలో తెలంగాణ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఈ కార్యాలయం ఏర్పాటు అంశాన్ని ఎగ్జామిన్ చేసి తదుపరి చర్యలకు ఉపక్రమించాలని మాత్రమే పేర్కొన్నారని, ఇంకా అనుమతులు మంజూరు కాలేదని తోట వేణు పేర్కొన్నారు. ఒక వేళ అనాలోచితంగా ఏకపక్షంగా కార్యాలయం ఏర్పాటుకు ముందుకు పోతే, అన్ని రకాల పేద ప్రజల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్‌ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తోట వేణు తెలిపారు.

# శాత్రాజుపల్లి గ్రామాన్ని టేకుమట్ల మండలంలో కలపవద్దు

**- జీవో ఆర్‌టి నెంబర్ 193 గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలి**


**- ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల డిమాండ్**



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో కలపవద్దని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో చేర్చుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ఆర్‌టి నెంబర్ 193 గెజిట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. శాత్రాజుపల్లి గ్రామం భౌగోళిక స్థితిగతులను బట్టి గ్రామస్తులకు సంబంధించిన వ్యవసాయ భూములు, బ్యాంక్ అకౌంట్స్, పెన్షన్స్ ముత్తారం మండల పరిధిలోని ఉన్నాయని, వారికి నది మాత్రమే అడ్డుగా ఉందే తప్పా, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ఈ నదిపై వంతెన నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండివని, ఇప్పుడు నిర్మిస్తున్న ఒడేడు వంతెన వల్ల కూడా శాత్రాజుపల్లి గ్రామస్తులకు ఎంతో ఉపయో గకరంగా ఉందని పేర్కొన్నారు. శాత్రాజుపల్లి గ్రామంలో పారుపల్లి, వెంకటేశ్వర్లపల్లి, ఒడేడు, ముత్తారం తదితర గ్రామాలకు సంబంధించిన రైతుల పొలాలు ఉండటం వల్ల ఈ గ్రామంలోనే సాగు చేసుకుంటూ నిరంతరం ముత్తారం మండలానికి వెళ్ళి జీవనం కొనసాగిస్తున్నారని, ముత్తారం మండలంతో పోలిస్తే టేకుమట్ల మండలం ఈ గ్రామానికి చాలా దూరంగా ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కలపడానికి అభిప్రాయం తెలపడం కోసం ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్‌కు డిసెంబర్ 30, 2021లో తమ ప్రతిపాదనలను పంపడం జరిగిందని, ఇందులో స్పష్టంగా శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలో ఉంచాలని గ్రామంలోని ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో చేర్చాలూ ఇచ్చిన గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలని, శాత్రాజుపల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే కొనసాగించేలా జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని పలువురు వక్తలు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఓ మజీద్‌లో జరిగిన వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ముస్లింసోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, బిఆర్ఎస్ నాయకులు పు రాజ్‌కుమార్, లైశెట్టి బిక్షపతి తదితరులున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోనిమరో మజీద్‌లో జరిగిన వేడుకల్లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కూడా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లిం సోదరులను



ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగం, సహనం, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషనవేణ సురేష్ గౌడ్ తదితరులున్నారు.

# జులై 1న బిసి విద్యార్థి సంఘాల రాష్ట్ర వ్యాప్త కలెక్టరేట్ల ముట్టడి



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**
తెలంగాణలోని లక్షల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపకార వేతనాలు పెంచాలనే డిమాండ్లతో జూలై 1వ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ పిలుపు మేరకు జులై 1 శనివారం రోజున విద్యార్థులతో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ముందుగా విద్యార్థులచే తరగతుల బహిష్కరణ నిర్వహించి తదుపరి కలెక్టరేట్ ముట్టడించేందుకు పిలుపునిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణలోని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వో కార్యాలయాలు, డివిజన్ కేంద్రాల్లో ఆర్డీవో కార్యాలయాలు ముట్టడించేందుకు విద్యార్థులు సన్నధం అవ్వాలని ఆయన కోరారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలలో జాప్యం చేస్తూ ఇటు ప్రభుత్వం అటు కళాశాల యాజమాన్యం విద్యార్థులను మానసిక ఒత్తిడి గురిచేస్తూ వారి జీవితాలతో ఆటలాడుతూ కాలయాపన చేస్తుందని వెంటనే బకాయి ఉన్న 5 వేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, గోవర్ధన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దులను వధించిన వారిపై కేసు నమోదు

**ధర్మపురి, ప్రభాతవార్త :**
అధికారుల అనుమతి లేకుండా ధర్మపురి క్షేత్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఎద్దులను వధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ తెలిపారు. ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించి కేసు వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ధర్మపురిలో రెండుచోట్ల నాలుగు ఎద్దను మజర్, శేఖర్ అనే వ్యక్తులు అనుమతి లేకుండా యూసుఫ్, ఇస్మాయిల్‌లకు చెందిన స్థలాల్లో వధించడంతో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ధర్మపురి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ ఫిర్యాదు చేయడంతో పశువైద్యాధికారులతో పంచనామా చేయించి, అవి ఎద్దులుగా నిర్ధారించిన తర్వాత వాటిని ఖననం చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి సంఘటనపై నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కొందరు వ్యక్తులు ఇట్టి సంఘటన గురించి వదంతులు ప్రచారం చేస్తున్నారని, ఆవులను చంపినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, అలా ప్రచారం చేసిన వారిపై సైతం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కాగా ఇట్టి సంఘటన పట్ల హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మపురి బంద్‌కు పిలుపు ఇచ్చారు.



# శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లాలో విలీనం చేయవద్దు

**- జివో 193గెజిట్‌ను వెంటనే రద్దు చేయాలి**

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని ముత్తారం మండలం శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం చేసేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన జివో 193 గెజిట్‌ను వెంటనే రద్దు చేసి యధావిధిగా గ్రామాన్ని ముత్తారం మండలంలోనే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం సిఎంకు, సంబంధిత మంత్రికి లేఖ రాశారు. మంథని డివిజన్‌లోని ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రా జుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే నిలిపి వేయాలన్నారు. శాత్రాజుపల్లి గ్రామం భౌగోళిక స్థితి గతులను బట్టి గ్రామాలకు సంబంధించిన వ్యవ సాయ భూములు, బ్యాంకు లావాదేవిలు, వివిధ రకాల వ్యాపారాలు ముత్తారం మండలంలోని వివిధ గ్రామాలతో అనుసంధానమై ఉదన్నారు. శాత్రాజుపల్లి గ్రామానికి కేవలం మానేరునది మా త్రమే అడ్డు ఉందని ఈ నదిపైన వంతెన నిర్మిస్తే ఏలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ప్రస్తుతం ఓడేడ్ వద్ద నిర్మిస్తున్న వంతెన తో కూడ ఈ గ్రామానికి ఉపయోగం ఉంటుందన్నారు. శాత్రాజుపల్లి గ్రామంలో మండలంలోని ఓడేడ్, ముత్తారం, పారుపల్లి , వెంకటేశ్వర్ల పల్లి తదితర గ్రామాలకు సంబంధించిన రైతుల వ్యవసాయ భూములు ఉన్నాయని దీనితో ఈ గ్రామానికి నిరంతరం వారి రాకపోకలు ఉంటున్నాయని ముత్తారం మండలంతో పోలిస్తే టేకుమట్ల మండలం చాలా దూరంగా ఉంటుందన్నారు. గతంలో శాత్రాజుపల్లి గ్రామాన్ని భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో విలీనం కోసం 2021లో అభిప్రాయాలు అడుగగా అందరు ముత్తారం మండలంలోనే ఉంచాలని తమ అభిప్రాయాన్ని తెలిపా రన్నారు. దీనిని పరిశీలించి ప్రభుత్వం శాత్రాజు పల్లి గ్రామాన్ని ముత్తారం మండలంలోనే ఉంచే విధంగా జివో 193రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# భక్తులతో కిటకిటలాడిన మంథని గోదావరి తీరం

మంథని - ప్రభాతవార్త



తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం మంథని పట్టణ శివారులోని గోదావరినది తీరం భక్తులతో కిటకిటలాడింది. తొలిఏకాదశి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మంథని గోదావరినదిలో పవిత్ర స్నానాలు ఆచరించటానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా గోదావరితీరం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం తీరంలో ఉన్న శ్రీ గౌతమేశ్వర దేవాలయంలో పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్‌డిపో నుండి గోదావరినది వరకు భక్తుల రద్దీ విపరీతంగా పెరగటంతో పోలీసులు వారిని కంట్రోల్ చేశారు. అదేవిధంగా ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను చూశారు. అదేవిధంగా గోదావరి తీరంలోని భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దేవాలయం చేర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్‌తో కలిసి పర్యవేక్షణ చేశారు. భక్తులు ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తితే వారికి ప్రథమ చికిత్స అందించటానికి స్థానిక రెనే ఆసుపత్రి వారు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిదంగా జడ్పీ చైర్మన్ పుట్ట మదు గోదావరితీరంలో భక్తులు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకునేలా చూడాలని సూచించారు.

## తడి చెత్త, పొడి చెత్త డబ్బాల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయ సిబ్బందిలో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఉద్యోగులకు తడి చెత్త, పొడి చెత్త డబ్బాలను గురువారం జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం చింతల శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో నుంచి బయట పడేసే చెత్తను తడి, పొడి చెత్తగా వేర్పు చేసి వేయాలని, పొడి చెత్తలో ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు పెంకులు, చెడిపోయిన ఎలక్ట్రానిక్ విడి భాగాలు మొదలైనవి రిసైకిల్‌కు పంపించడానికి వీలు కలుగుతుందని అన్నారు. తడి చెత్తను వేరుగా వేయడం ద్వారా ఎరువుగా తయారు చేయడానికి వీలు కలుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇంటి వద్ద రెండు రకాల చెత్తవేయడానికి రెండు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, సీనియర్ఎస్టేట్స్ అధికారి జె.సునీత, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ వినయ్ సాగర్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు వేణుగోపాల్, వంశీధర్, పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ చిప్ప సత్యనారాయణ, జిఎం ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ (ఈద్ ఉల్ అద) వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతోపాటు రొంపికుంట, గుండారం గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు ఆయా మజీదుల్లో చేశారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి, మజీద్‌కు చేరుకొనిమత గురువు వివరించి బక్రీద్ పండుగ విశిష్టతను శ్రద్ధగా విన్నారు. అలాగే కొందరు జంతువులు కుర్బాని ఇచ్చి పేదవారికి దగ్గర బంధువులకు పంపిణీ చేశారు. తమ తమ ఇండ్లల్లో తీపి వంటకాలు చేసి ఆప్తులకు మిత్రులకు పంపిణీ చేశారు. నమాజ్ అనంతరం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, రఫీ, అహ్మద్ ఖాన్, ఇంతియాజ్, షౌకత్ ఖాన్, ఖాలీక్, మతిన్ ఖాన్, ఇజాజ్ ఖానన్, షాకీర్, దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కుల మతాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.




## ఎల్‌ఓసి అందించిన కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కాంపల్లి రూపకు మంజూరైన ఎల్‌ఓసిని గురువారం గ్రామ సర్పంచ్ మంగ దామోదర్‌రెడ్డి అందించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆసుపత్రిలో వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1,50,000 ఎల్‌ఓసిని అం దించారు. ఈ సందర్భంగా భాదితురాలు ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కావటి భూమయ్య, తోకల మల్లేశ్, వార్డు సభ్యులు కావటి సందీప్, పోయిల శేఖర్, జంగిలి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పరీక్షకోసం ప్రత్యేక బస్సులు

మంథని - ప్రభాతవార్త

జులై 1 శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం మంథని ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్లు డిఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ పరీక్ష రాసే అభ్యర్థుల కోసం మంథనిలోని 3 పరీక్షకేంద్రాలతో పాటు పెద్దపల్లిలోని 14 పరీక్షకేంద్రాలకు, సెంటనరికాలనీలోని జెఎన్‌టియు పరీక్ష కేంద్రానికి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా కరీంనగర్‌నుండి పెద్దపల్లి నుండి సెంటనరికాలనీ, మంథని వరకు ప్రత్యేక బస్సులు నడిపించటం జరుగుతుందని పరీక్ష అయిన తరువాత తిరిగి వారిని యధాస్థానాలకు చేర్చేవిధంగా బస్సులను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గ్రూప్ 4 పరీక్షలు రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**- ఆదివరహా స్వామిని దర్శించుకున్న మంథని సిఐ**

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ మండలంలోని



ఆలయాన్ని గురువారం భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని ఆదివరహా స్వామి ఆలయను జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే మంథని సిఐ సతీష్ దంపతులు స్వామివారిని దర్శించుకొని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## వకీలుపల్లి గనిలో స్వచ్ఛతా పక్వాడా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో గురువారం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. గని మెనేజర్ రవి కిరణ్ ఉద్యోగులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గని సైట్ ఆఫీస్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్ గదుల ముందు పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఓఎస్ రామ్‌కుమార్, సంక్షేమాధికారి ఒంకారి బాబు, ఫిట్ ఇంజనీర్ జలపతి, ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, సీనియర్ అండర్ మేనేజర్ అజయ్ కుమార్, వకీలుపల్లి ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**- కర్ణాటకలో అరెస్ట్ చేసిన జిల్లా టాస్క్‌ఫోర్స్, వేములవాడ పోలీసులు**

**- 2,60,000లు నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి వేములవాడ పోలీసులు కర్ణాటకలో అరెస్ట్ చేసి జిల్లాకు తీసుకురాగా గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో విలేకరుల ఎదుట వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కరీంనగర్‌జిల్లా కొత్తపల్లి మండలం లక్ష్మీపూర్‌కు చెందిన కళ్లెం శ్రీనివాస్ కరీంనగర్ జిల్లాలో బోర్‌వెల్ దుకాణం నడుతూ జీవిస్తున్నాడు. శ్రీనివాస్ జూన్ 3వ తేదీన లక్ష్మీపూర్ నుండి తన బెలోనో కారులో వేములవాడకు వచ్చి బొమ్మస్వామి అనే వ్యక్తిని కలువగా అతని వద్ద నుండి చెక్కు తీసుకొని వేములవాడ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో డబ్బులు డ్రా చేసి 5 లక్షల రూపాయలను టవల్‌లో కట్టి డ్రైవర్ వెనుక జిప్ కవర్ సీటులో ఉంచాడు. అనంతరం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని తన సోదరి ఇంటికి వెళ్లి బయటకు వచ్చి చూడగా కారు వెనుక అద్దాలు పగులగొట్టి ఉండడంతో పాటు కారులో ఉన్న 5 లక్షల రూపాయలు కనిపించకపోవడంతో డబ్బుకోసం వెతికినా కనబడలేదు. దీంతో వేములవాడ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వేములవాడ డీఎస్పీ ఆధ్వర్యంలో వేములవాడ టౌన్ సిఐ వెంకటేష్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి సిబ్బంది స్పెషల్ టీంతో పలు కోణాల్లో విచారణ చేపట్టి సాంకేతికత ఆధారంగా నిందితులు కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. వెంటనే స్పెషల్ టీమ్ కర్ణాటక వెళ్లి షిమోగా జిల్లా భద్రావతి తాలూకా కర్ణాటకలోని శివు అలియాస్ శివను అదుపులోకి తీసుకుని జిల్లాకు తీసుకువచ్చి విచారించగా 5 లోల దొంగతనం చేసినట్లు వెల్లడించాడు. దీంతో వేములవాడలో చేసిన రెండు దొంగతనాలలో 2,60,000 లు రికవరీ చేసినట్లు తెలిపారు. అలాగే గత మే నెలలో వేములవాడలో ఓ మెడికల్ షాపు ముందు నిలిపి ఉంచిన మోటార్ సైకిల్‌లో నుండి 40 వేలు దొంగిలించినట్లు నిందితుడు తెలిపాడన్నారు. పరారీలో ఉన్న మిగతా దొంగలను కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని విధిగా ప్రతిఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేసు త్వరితగతిన చేధించిన స్పెషల్ టీమ్ డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ మారుతి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అక్షర్, శ్రీనివాస్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# యువకుడు ఆత్మహత్య



**- నిరుపేద కుటుంబంలో విషాదం**

**చందుర్తి, ప్రభాతవార్త :** గుండె ఆపరేషన్ చేయించుకున్న తర్వాత నెలనెలా మందు గోలీలు వాడాల్సి ఉండగా చేతిలో డబ్బులు లేకపోవడంతో గోలీ మాత్రలు కొనలేక యువకుడు ప్రాణాలు వదిలిన ఘటన చందురిత మండలం బండపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మంజుల రమేష్(32) అనే యువకుడు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుండగా గత సంవత్సరం కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్‌లో ఆపరేషన్ జరిగింది. దీంతో వైద్యులు నెలనెలా గోలీ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. దీంతో రమేష్ ప్రతినెలా 5 వేల రూపాయలు ఖర్చు చేసి కరీంనగర్‌లో గోలీలను కొనేవాడు. రమేష్ నిరుపేద కుటుంబం కావడంతో కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల చేతిలో పనిలేకపోవడంతో గోలీ మాత్రలు కొనుగోలు చేయకపోవడంతో గుండెకు నొప్పి రావడం జరిగింది. దీంతో రమేష్‌ను భార్య రేఖ కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వెంటనే హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించగా గోలీ మాత్రలు కొనడం ఇబ్బందిగా మారింది. చేతిలో డబ్బులు లేకపోవడంతో నిర్లక్ష్యం చేయడంతో రమేష్ ప్రాణాలు వదిలాడు. ఇదిలా ఉండగా మృతుడి తండ్రి లస్మయ్య పేరిట ప్రభుత్వం ఎకరం భూమి అట్టా ఇచ్చింది. ఇట్టి భూమి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఇతరుల పేరిట మారింది. ఒకవేళ భూమి పట్టా రమేష్ పేరిట ఉంటే రైతు భీమా వచ్చేదని గ్రామస్తులు తెలిపారు. మృతుని భార్య రేఖ ఇద్దరు చిన్నారి పిల్లలు కేప, జోసెఫ్ ఉన్నారు. గతంలో అనారోగ్యంతో ఈ కుటుంబంలో రమేష్ సోదరులు లచ్చయ్య, దేవయ్యలు కూడా మృతిచెందారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గృహలక్ష్మీ బీసీ కుల వృత్తుల పథకాలపై మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మధ్యతరగతి కులస్థుల సొంతింటి కల నెరవేర్చేందుకు గృహలక్ష్మీ పథకం కింద మూడు లక్షల ఆర్థిక సహాయం బీసీ కులాల కల వృత్తులను ప్రోత్సహించేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని జీవో జారీ చేయడం పై పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు పథకాలపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు అన్నారు. గురువారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టిఆర్ఎస్ పార్టీ అని అధికారంలోకి రాని పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందితే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు రావని గ్రహించి పథకం ప్రకారం సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తులందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం మంజూరు అయ్యాయని తెలియగానే మాజీ ఎమ్మెల్యే జీర్ణించుకోలేక రాజకీయ గ్రామాలకు తెరలేపాడని విమర్శించారు.

## మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన కార్యక్రమం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో శ్రీమహాలక్ష్మి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృదిగా కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సకల సౌభాగ్యాలు వర్ధిల్లాలని దీవించాలని 24 గంటల భజన కార్యక్రమాన్ని స్థానిక మహాలక్ష్మి దేవాలయంలో సాధు భజన మండలలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు పులి సత్యంగౌడ్, సిరికొండ శ్రీనివాస్, చిలుక పెంటయ్య, సిర్రం తిరుపతి, గొట్టె ప్రభాకర్, మార్త సత్తయ్య, రాకేష్, డిష్ రాజు, సాధు సజ్జన భజన మండలి సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎంపిపి నిధులతో బోరు బావులకు భూమిపూజ**



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని ఆదర్శ యువజన సంఘం, ముదిరాజ్ సంఘం, అయ్యవార్ల వీధికి ఎంపిపి నిధుల నుండి బోరు బావుల కోసం 5 లక్షలు మంజూరు కాగా అట్టి బోరుబావులకు ఎంపిపి గంగం స్వరూపారాణి మహేష్ చేతుల మీదుగా గురువారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్పిటిసి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలో భాగంగా ఇప్పటికే చాలా కుల సంఘాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మండల పరిషత్ నిధుల నుండి మండల కేంద్రంలోని ఎలక్షన్‌లో ప్రజలకు కుల సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తున్నామని అన్నారు. కుల సంఘాలను బలోపేతం చేయడానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నారన్నారు. కుల సంఘ భవనాల నిర్మాణాలకు ప్రొసీడింగ్‌లు మరియు బోరు బావుల కోసం నిధులను మంజూరు చేస్తూ మండల అభివృద్ధికి నిరంతరం ఎమ్మెల్యే కృషిచేస్తున్నారన్నారు. మండల ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే రమేష్‌బాబు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు చెప్యాల గణేష్ మ్యాకల రాజేందర్, పల్లి గంగాధర్, గొళ్ళెం నర్సింగ్ నాయకులు పూదరి శ్రీనివాస్, తలారి నర్సయ్య, పోగుల నర్సయ్య, పాల నర్సయ్య, అంబటి రాములు, ఎల్లాల గంగారెడ్డి, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగరాజం, పిప్పరి మోహన్, ఇప్ప మల్లేశం, ఒద్యారపు మోహన్, గంగారెడ్డి పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య ప్రొసీడింగ్ అందజేత



**చందుర్తి, ప్రభాతవార్త :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలో మహాలక్ష్మి దేవాలయంలో అర్చకునికి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ధూప దీప నైవేద్య ప్రొసీడింగ్ కాపీని గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో ధూప దీప నైవేద్యం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, బత్తుల కమలాకర్, మల్లయ్య, పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో గురువారం వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు జరిగాయి. తొలి ఏకాదశి సందర్భంగా రాజన్న ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలలో పరివార దేవతలకు అభిషేకాలు అర్చనలు చేశారు. రుక్మిణి విఠలేశ్వర స్వామికి పంచోపనిషత్ ద్వారా అభిషేకము సాయంత్రం మహాపూజ నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా ఆలయంలో వేములవాడ సిరిసిల్ల భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం గురువారం ఉదయం నుండి శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ వరకు కొనసాగుతుంది. తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

## తెలంగాణ గొప్ప గాయకున్ని కోల్పోయింది

**- దళిత సంఘాల నాయకులు బత్తుల భూమయ్య**

చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర గిడ్డంకుల చైర్మెన్ తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ మరణంతో తెలంగాణ రాష్ట్రం గొప్ప నాయకున్ని కోల్పోయిందని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు బత్తుల భూమయ్య అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన గళంతో ఉద్యమానికి ఊపిరి పోశారనిఅన్నారు. ఆయన పాట ప్రతినోట బతికి ఉంటుందని ఆయన భౌతికంగా లేకపోవడం బాధకరంగా ఉందని అన్నారు. ఆయన సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో దళిత ఉద్యోగ సంఘం నాయకులు పంగ నాగేష్, కుక్కల రాజయ్య, సంబోజి రాజేష్, సంబోజి రవీందర్, దళిత సంఘం నాయకులు దొంత సురేందర్, మేకల శ్రీనివాస్, మేకల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా పట్టణంలో పలు ఆలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం, శివ కేశవ ఆలయం, సాయిబాబా మందిరం, మణికంఠ ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైనారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో అర్చకులు సింహచలం జగన్మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు.

## అంబారిపేటలో పౌర హక్కుల దినోత్సవం




ఎండపల్లి, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం సమావేశం గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించబడుతుందని ఎండపల్లి మండల తహశీల్దార్ మెండి ఉదయ్‌కుమార్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.షెడ్యూల్ కులములు,షెడ్యూల్ తెగల వారిపై అంటరానితనం నిర్మూలన,నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే నిమిత్తం వివిధ గ్రామ పంచాయతీలో అధికారిక ప్రకటన వివరాల జాబితా మేరకు పౌర హక్కుల దినోత్సవం జరుపుకొనుట జరుగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు.కాగా ఈ కార్యక్రమాన్ని ఎండపల్లి మండల రెవెన్యూ శాఖ గిర్దావర్ వంగల కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించనున్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన బల్మూరి వెంకట్



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: బక్రీద్ పండుగ సందర్భంగా జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ గురువారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాను దర్శించుకున్న వెంకట్ భక్తిశ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గాలోని సయ్యద్ ఇంకుషావలి కి చాదర్ ను కప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**




జగిత్యాల,ప్రభాతవార్త : జగిత్యాల పావని కంటి ఆసుపత్రి,అపీ,రోటరి క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో డా.విజయ్,కౌన్సిలర్‌లు కూతురు రాజేష్,శివ కేసరి బాబు,పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్‌రావు,నాయకులు జాన గోపి,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ మృతి తీరని లోటు

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తన పాట మాటలతో తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి,గాయకునిగా అందరి మన్ననలు పొంది,ఉద్యమంలో పాటలతో ఉత్సహ పరిచి ప్రజలను ఆలోచింపజేసిన మిత్రుడు సాయిచంద్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.వారికి ఘన నివాళి అర్పిస్తూవారి ఆత్మకి స్వర్గ ప్రాప్తి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం జగిత్యాల పట్టణంలో పురాతన ఖిల్లా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొని,ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ బిఆర్ఎస్,మైనార్టీ నాయకులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబ వ్యక్తి దహన సంస్కారాలకు ఆర్థికసాయం

**- మానవత్వం చాటుకున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు**

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మంజుల రమేష్ గత కొన్ని రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నాడు. మందులకు డబ్బులు లేకపోవడంతో ఆరోగ్యం క్షీణించి గురువారం మృతిచెందారు. నిరుపేద రమేష్ అంత్యక్రియలకు బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు 12 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. మృతునికి భార్య రేఖ ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి కుటుంబానికి చల్మెడ లక్ష్మీనరసింహారావు సహకారంతో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్ తదితరులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 12 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని చల్మెడ లక్ష్మీ నరసింహారావు హామీ ఇచ్చారు.



## బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా పెద్దెల్లి అనిల్ కుమార్




చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన పెద్దెల్లి అనిల్ కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, యువత కార్యక్రమాలలో పెద్దెల్లి అనిల్ చురుకుగా పాల్గొని శ్రేయశీలకంగా నిలవడంతో ఆయనను పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దెల్లి అనిల్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు లోబడి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## గాయకుడు సాయిచందు మృతి తీరని లోటు

**-ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్, ఉద్యమ గాయకుడు సాయిచంద్ మృతి తీరని లోటు అని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సాయిచంద్ ఉద్యమ కాలం నుండి గాయకుడిగా ప్రజాదారణ పొంది ఉద్యమానికి ఊతాన్ని ఇచ్చారని అన్నారు. ఆయన గుండెపోటుతో మరణించడం గుండెల్ని పిండివేస్తుందని బాదతప్త హృదయంతో అన్నారు. ఆయన మరణవార్త నమ్మలేకపోతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ ఒక గొప్ప గొంతుకను కోల్పోయిందని అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.

## డిగ్రీ కళాశాల తరలింపు ప్రజా ప్రతినిధుల అసమర్ధతకు నిదర్శనం

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరలింపు స్థానిక ప్రజా ప్రతినిధుల అసమర్ధతకు నిదర్శనమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. చొప్పదండి నియోజక వర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలను విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి నియోజక వర్గానికి తరలించడం అన్యాయమని అన్నారు.స్థానిక అధికార ప్రజా ప్రతినిధులు దీనిపై పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అసమర్ధతకు అద్దం పడుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో పేదవారు మాత్రమే చదువుకుంటారనిడిగ్రీ కళాశాల తరలిపోవడంతో స్థానికంగా ఉన్న పేదవారికి డిగ్రీ విద్య అందని ద్రాక్షగా మిగిలే అవకాశం ఉందని ఆవేదన చెందారు. డిగ్రీ కళాశాలను చొప్పదండి లోనే ఉంచి ఉపాది కల్పన కోర్సులను ప్రవేశపెట్టాలని ఆయన విద్యాశాఖను కోరారు.

## ప్రమాదకరంగా కిష్టంపేట-బండపల్లి రహదారి

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి-కిష్టంపేట రహదారి ప్రమాదకరంగా మారింది. రెండు గ్రామాలను కలుపుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్ ఏర్పాటు చేయగా ఈ కట్టపైన రహదారి మరమ్మతులు చేపట్టకపోవడంతో వర్షపు నీరు కట్ట లోపలికి చొచ్చుకుపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. బండపల్లి మైసమ్మ వద్ద ప్రమాదకరంగా గోతి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎవరైనా ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదానికి గురికావాల్సిందే. ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షానికి ఏర్పడ్డ గోతిని పూడ్చాలని బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉద్యమగాయకునికి నివాళులు అర్పించిన జడ్పీచైర్మన్

*నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త*

బుధవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందిన తెలంగాణ ఉద్యమ గాయకులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచందు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి గురువరాం సాయిచందు పార్ధివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధనలో ఆయన పాట అనే ఆయుధంతో ముందుకు సాగిన విధానాన్ని గుర్తుచేసుకున్నారు. వారి వెంట కౌన్సిలర్ మోహన్‌బాబు, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య తదితరులు ఉన్నారు.



# సాయిచంద్‌కు నివాళులు ఆర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త*



ప్రముఖ గాయకులు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో గురువరాం నార్కట్‌పల్లి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తు చేసుకుని జోహార్లు పలికారు. కార్యక్రమంలో మండల మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి సర్పంచ్ అచ్చాలు గౌడ్, మాజి మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, వేముల నర్సింహ్మా, మట్టిపల్లి శ్రీను, మేడబోయిన రాంబాబు, జిల్లా పృధ్వి రాజ్, సంపత్, పులిజాల రవి, సంపత్, మాదాసు విజయ్, రాజు, మణి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ది : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ద్వారానే గ్రామాల సమగ్రాభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకలు కుసుమ రవికుమార్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, నర్సిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, వాడపల్లి



సోమయ్య, తుమ్మల మంగయ్య, నరేష్, సంతోష్, యాదగిరి, రాంబాబు, మహేష్, శివ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సులో పాల్గొన్న అనుముల కల్లుగీత కార్మికులు

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 29:*



జనగాం జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తల రాష్ట్ర చైతన్య సభల సందర్భంగా గురువారం నిరవహించిన రాష్ట్ర సదస్సుకు అనుముల మండలంలోని కల్లుగీత కార్మికులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌వీ రమణను మండల నాయకులు కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్లు వేములకొండ పుల్లయ్య, బొడ్డు లక్ష్మి, మండల అధ్యక్షులు కాట్నం యాదగిరిగౌడ్, నర్సింగ్ సైదులుగౌడ్, కాసాని సత్తయ్య, కల్లుగీత కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిచందుకి ఘనంగా నివాళులు

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 29:*



మలిదశ ఉద్యమకారుడు సాయిచందు మరణం బీఆర్ఎస్ ఖపరీట్కిఇ తీరని లోటని, తెలంగాణప్రజలను అయన అటలపాటలతో అలరించి తెలంగాణ సామాజనకి ఎనలేని కృషి చేశారని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు చెరుపల్లి ముత్యాలు అన్నారు. గురువారం హాలియాలో సాయిచందు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సాయిచందు అకాల మరణం చాలా బాధకరమణి, కుటుంబ సభ్యులకు పగ్రాడ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు దుబ్బ డేవిడ్‌రాజు, సురభి రాంబాబు, వడ్డే సతీస్‌రెడ్డి, బందిలి సైదులు, తాడోజు సైదాచారి, షేక్ అన్వర్, గోపిశెట్టి సైదులు, లింగాల నరేసన, గార్లపాటి ఎల్లయ్య, దుండిగల శ్రీనివాస్, కాట్నం నాగరాజు, సాయి, గడ్డం సోము, అర్య, కేతేపల్లి సైదులు, కృష్ణ, తిరుమల్, త్ఇల్, జానకిరాములు, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక బస్సులు

*నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త*

జూలై 1 జరుగనున్న గ్రూప్ 4 ఉద్యోగ అర్హత పరీక్షకు హాజరుకానున్న పరీక్షార్దుల సౌకర్యార్థం నార్కట్‌పల్లి నుండి ఎంజి యునివర్సిటీ, నకిరేకల్, నల్లగొండ రూట్లలో ప్రత్యేక బస్సులనను నడుపనున్నామని, ఉద్యోగార్ధులు ఈ సేవలను సద్వినియోగజరుచుకోవాలని నార్కట్‌పల్లి డిపో ఇంచార్జ్ డిఎమ్ ఎం. వెంకటలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయిచంద్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త*



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ ప్రముఖ గాయకులు సాయి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. గురువరాం హైద్రాబాదులో సాయి చంద్ పార్ధివ దేహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.

# నేడు సర్వసభ్య సమావేశం

*పెన్‌పహాడ్, జూన్ 29, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నెమ్మాది బిక్షం అద్యక్షతన నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశానికి అన్ని గ్రామాల ప్రజా ప్రతినిదులు, ఆయా శాఖల మండల, గ్రామాలస్థాయి అధికారులు తగిన సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు. సభ దృష్టికి తీసుకువచ్చిన గ్రామాల్లోని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారని తెలిపారు.

# ఘనంగా తొలిఏకాదశి పూజలు

*నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త*



ఆషాఢ శుద్ధఏకాదశిని తొలిఏకాదశిగా హైందవధర్మంలో అత్యంత పవిత్రంగా ఆచరించే ప్రాముఖ్యమైన రోజును మండల ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించారు. గురువరాం తొలిఏకాదశి సందర్భంగా మండలంలోని దేవాయాలకు భక్తులు వెకువఝామునుండే బారులుతీరి ప్రత్యేకపూజార్చనలు చేశారు. ప్రసిద్ధశైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా నలుమూలలనుండి భక్తులు బారుతీరి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తొలిఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజి జడ్పీటిసి

*నార్కట్‌పల్లి, జూన్ 29 ప్రభాతవార్త*



మహమ్మదీయుల పవిత్ర పండుగ, త్యాగానికి మారుపేరుగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా నార్కట్‌పల్లి మండల మహమ్మదీయ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు మాజి జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య. గురువారం బక్రీద్ సందర్భంగా స్థానిక మసీదులో ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులను ఆయన కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎండి. అజీజ్, వాజిద్ అలీ, షబ్బీర్, యాసిన్ ఖాన్, దూదిమెట్ల వెంకన్న, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ ప్రజా నాయకుడు సాయిచంద్ మరణం తీరని లోటు

## కళాశ్రీ అధినేత గుండేటి రాజు

**జగిత్యాల,ప్రభాతవార్త :**
తెలంగాణ ఉద్యమ కెరటం,ప్రజా గాయకుడు సాయిచందు మరణం తెలంగాణ కళా రంగానికి తీరని లోటని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు.తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను ఉత్తేజ పరచిన గొప్ప గాయకుడని,నేడు తెలంగాణ ప్రభుత్వంలో గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగుతున్న తరుణంలో ఇలా జరగడం యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని బాధలో ముచ్చెత్తిన సాయిచంద్ మన మధ్యలో భౌతికంగా లేకున్న పాట రూపంలో చిరంజీవిగా ఉంటాడని గుండేటి రాజు అన్నారు.గురువారం కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గాన కోకిల ఎలిగేటి రాజేంద్రప్రసాద్,ఎలుగందుల రవి,బండారి వెంకటేశ్వర్లు,గొల్లపల్లి శ్రీరాములు గౌడ్,కొమురవెల్లి లక్ష్మినారాయణ,గాయకుడు అభి,బద్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కాగా ముస్లింలు సమీపంలోని మసీదులలో ప్రార్ధనలు నిర్వహించుకుని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా పట్టణ శివారులోని వెంకట్రావుపేట ఈద్గాలో పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురష్కరించుకుని ముస్లిం సోదరులలకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఉండాలని ఆభిలాషించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండుగ... జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని మానవాళికి



గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, మార్గం గంగాధర్, సుధాకర్‌గౌడ్, కొమొరెడ్డి శ్రీనివాస్, జావిద్, నవాబ్, జియో, పురుషోత్తం, ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్ష అభ్యర్థులు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**
జూలై 1న గ్రూప్-4 పరీక్ష వ్రాసే అభ్యర్థులు ఆర్టీసి బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి ఆర్డీసి డిపో మేనేజర్ జి.వేదవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు డిపో మేనేజర్ మాట్లాడుతూ టిఎస్పి ఎస్సి గ్రూప్-4 పరీక్ష అభ్యర్థులకు, ఉద్యోగులకు జూలై1న ఉదయం 4గం.ల నుండి సాయంత్రం 7గం.ల వరకు టిఎస్ ఆర్టీసి బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పరీక్ష వ్రాయు అభ్యర్థులు, ఉద్యోగులు టిఎస్ ఆర్టీసి బస్సులో ప్రయాణించి తమ పరీక్ష కే ంద్రాలకు క్షేమంగా, భద్రంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 9010573250ను సంప్రదించాలని కోరారు.

## సాయి చంద్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
ప్రజా గాయకుడు సాయిచంద్ మృతి పట్ల మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జోత్యక్క, కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్‌లు గురువారం తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పల్లెల్లో, పట్టణాల్లో తన పాటతో ఆయన చేసిన సేవ మరువలేనిదని తెలిపారు. పిన్న వయసులోనే ఆయన ఆకాల మరణం పొదండం చాలా బాధ కల్గించిందని తెలిపారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**పెన్‌పహాడ్, జూన్ 29, ప్రభాతవార్త:**
ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్‌ను మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాబ్రాస్థాన్‌ల వద్ద మత పెద్దలతో కూడి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పెద్దలకు పాయితలు ఇచ్చి మజీద్‌లో వారి పేరున ఖురాన్ గ్రందాన్ని పటించి ఒకరిని ఒకరి అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు షేక్ రఫీ, లతీఫ్, సైదులు, రహమాన్, జానిమియా, ఫకీర్ సబ్, జాకిర్ హుస్సేన్, మహబూబ్ అలీ, ఉస్మాన్, జానీ ఫరీఫ్, చాందు పాసా, హుసేన్, రహీమ్, రజిమ్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ కెమెరా దినోత్సవ వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురికి చెందిన ఫోటో,వీడియో గార్ల ఆధ్వర్యంలో జాతీయ జెండా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు.ప్రపంచ ఫోటో గ్రాఫర్ల సంక్షేమం కోసం స్థానికంగా కెమెరాలకు పూజలు నిర్వహించారు.కెమెరాలను అమ్మవారి లాగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే హోమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ల యూనియన్ బాధ్యులు కిషన్,వడ్లూరి రవీంధర్,ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహాత్య

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన మల్యాల నర్సయ్య(65) గత 20రోజుల క్రితం సైకిల్ పై నుండి కిందపడగా నడుము భాగంలో ఎముక విరిగి గాయపడ్డాడు. అప్పటి నుండి బాధితుడు నర్సయ్య మంచంమీదనే ఉంటూ తన స్వంత పనులు చేసుకోలేక బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో నర్సయ్య తన పాత ఇంట్లోనే



ఉంటుండగా బుధవారం రాత్రి 10గం.లకు అతని భార్య బుచ్చిరాజు అన్నం పెట్టి కొడుకు ఇంటికి వెళ్ళింది. కాగా గురువారం ఉదయం 6గం.ల సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటి బయట ఉన్న గుమ్మానికి నర్సయ్య ఉరివేసుకుని మృతి చెంది ఉన్నాడు. తన పనులు తాను చేసుకోలేకపోతున్నాననే బాధతో జీవితంపై విరక్తి చెంది నర్సయ్య ఉరివేసుకుని మృతి చెందాడని భార్య బుచ్చిరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్‌కుమార్ కేసు నమోదు చేసుకున్నారు.

### సాయి చంద్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**
ప్రజా గాయకుడు సాయిచంద్ మృతి పట్ల మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జోత్యక్క, కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్‌లు గురువారం తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పల్లెల్లో, పట్టణాల్లో తన పాటతో ఆయన చేసిన సేవ మరువలేనిదని తెలిపారు. పిన్న వయసులోనే ఆయన ఆకాల మరణం పొదండం చాలా బాధ కల్గించిందని తెలిపారు.

# ప్రజానాయకులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - ఉషయ్య

**నార్కట్‌పల్లి, జూన్ 29 (ప్రభాతవార్త)**



పదవులు, ప్రాంతాల భేదాలు లేకుండా ఎక్కడ ప్రజలకు ఏ అవసరమున్నా నేనున్నానంటూ స్పందించే ప్రజానాయకులు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో చౌడంపల్లి నుండి బ్రాహ్మణ వెల్లెంల (గొల్లోంబావి) వరకు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రజలకు ఆయనను ఆశ్రయించగానే తన సొంత డబ్బులతో మట్టిరోడ్డు వేయిస్తానని హామి ఇచ్చి నిధులను అందించారు.గురువారం మట్టి రోడ్డు పనులను ఆయన మాజి ఎంపిపి పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో మాజి సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు నల్లబొతు సత్తయ్య, ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన నర్సింహ్మ (పెద్దగొల్ల), వెంకన్న, లింగయ్య, లక్ష్మణ్, మహేశ్, స్వామి,యాదగిరి,కృష్ణయ్య, రవి, మల్లేష్, మధు, నాగరాజు, నర్సింహ్మ, గిరి, యాదయ్య, మల్లేష్, మధు (చిన్న),బింగి శ్రీను, విశ్వనాధుల లింగాచారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

**త్రిపురారం,29జూన్,ప్రభాతవార్త:**
సొంత స్థలం ఉండి ఇంటిని నిర్మించుకునే నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 5లక్షలకు పెంచాలని,గ్రామ సభల్లో అర్హుల గుర్తింపులో పారదర్శకత పాటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మినారాయణ కోరారు. గురువారం గోగుల ఇద్దయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని,ప్రజలకు న్యాయం జరిగేందుకు ప్రజా సంఘాల ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలుచేయక తప్పదన్నారు.అదే క్రమంలో ఇంటి స్థలాల సాధనకై జులై 3న నిర్వహించే కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలంతో పాటు ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని,ప్రస్తుత సీజన్‌లో

నకిలీ,కల్తీ విత్తనాల విక్రయదారులపై జిల్లా అధికారులు నిఘా పెంచి బాధ్యులపై పిడియాక్టు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దైద శీను,మండల కమిటి సభ్యులు కొప్పు వెంకన్న, దైద జానకమ్మ, నర్సిరెడ్డి, అంజయ్య, ఎస్‌కె జానీ తదితరులు పాల్గొన్నారు

## సాయిచంద్ మృతి తీరనిలోటు: రామ్‌లక్ష్మణ్

**మోతె, జూన్ 29, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ అకాల మరణం పట్ల యూత్ తెలంగాణ ప్రజలకు తీరనిలోటని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా సారథులు పల్లెల రామ్‌లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సాయి చంద్ మృతికి సంతాపంగా మౌనం పాటించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ఆకర్షితుడై నాటి నుండి పాటతో పాటు ప్రజా సమస్యలపై అలుపెరగని బాటసారిగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోసించిన కవి గాయకునిగా అలుపెరగని పోరాట స్ఫూర్తి తగిలించడం జరిగిందని తెలిపారు. నేడు బంగారు తెలంగాణకు బాటలు వేసే దిశగా పనిచేస్తున్న నిజాయితీ కలిగిన కవి కళాకారుడని కొనియాడారు. సాయిచంద్ కుటుంబానికి ప్రగాడ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. వెంకన్న, జి. క్రాంతి, రవి, గంగాదర్‌బాబు, డి. సాయి, పాప, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రూప్-4 పరీక్షలు

- గ్రూప్-4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి
- జూలై-1న ఉదయం 8 గంటల నుండి 9.45 వరకు
- మధ్యాహ్నం 1 గంట నుండి 2.15 గంటల వరకు
- పరీక్షా సెంటర్‌లోనికి అనుమతి
- పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే మేయిన్ గేట్ మూసివేయడం జరుగుతుంది
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జూలై 1న ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు,మధ్యాహ్నం 2.30 గంటలనుండి 5 గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో,ముందుస్తుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8 గంటల నుండి 9.45 వరకు,మధ్యాహ్నం 1 గంట నుండి 2.15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని,పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందే మెయిన్ గేట్ మూసి వేయడం జరుగుతుందని,సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఉండదని,అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్ వంటివి,అనుమతి లేనివి తీసుకొని రావద్దని,అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకరావాలని,మహిళలు విలువైన ఆభరణాలు ధరించి పరీక్ష హాల్‌కు రావద్దని సూచించారు.ఒరిజినల్ హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటీ ఫోటో ఐడి గుర్తింపు కార్డు తీసుకొని రావాలని సూచించారు.జిల్లాలో 73 పరీక్షా కేంద్రాలలో 21,937 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షా కేంద్రానికి వెళ్లే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు ఎలక్ట్రానిక్ వస్తువులు,సెల్‌ఫోన్‌లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్‌పై ఫోటో,సంతకం పరిశీలన చేసుకోవాలని,హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గాలేని పక్షంలో గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన 3 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని, లేనిపక్షంలో పరీక్ష రాయడానికి అనుమతించబోరని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్‌పై సూచనలు చదవాలని, హాల్ టికెట్‌నెంబర్, ప్రశ్నాపత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో ఏమైనా ప్రింటింగ్ సరిగా లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగించడం జరుగుతుందని, చివరి 5 నిమిషాలను సూచిస్తూ హెచ్చరిక బెల్ మోగుతుందని,దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని కలెక్టర్ తెలిపారు.ఓఎంఆర్ షీట్‌పై వైటనర్, ఎరైజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ పాల్పడితే ఆ ఓఎంఆర్ షీట్ చెల్లదని, పరీక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడడం,పరీక్షా ముగిసిన తరువాత అభ్యర్థులు తమ ఓఎంఆర్ షీట్‌ను ఇన్విజిలేటర్ అప్పజెప్పిన తర్వాత ఎడమ చేతి బొటనవేలి ముద్ర ఇవ్వాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## గ్రూప్ 4 అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

- పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫెన్లకు, ఎల్రకానిక్ పరికరాలకు అనుమతి లేదు
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** జూలై 1న జరుగు గ్రూప్ 4 పరీక్షను వ్రాసే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 4 పరీక్షను వ్రాసే అభ్యర్థులు జూలై 1న ఉదయం 9:45, మధ్యాహ్నం 2:15 లోగా పరీక్ష కేంద్రం లోపల ఉండాలని, ఆ తరువాత ఎట్టి పరిస్థితులలో కూడా లోపలికి అనుమతించడం జరగదని, పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. సెల్ ఫోన్, స్మాట్ వాచ్, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని అన్నారు. హాల్ టికెట్‌పై ఫోటో రానివారు మూడు పాస్ ఫోటోలతో గెజిటెడ్ అధికారి అటెస్టేషన్ చేయించుకొని వెళ్లాలని, మిగిలిన వారు ఎదైన ఒక ఒరిజినల్ ఫోటో ఐడెంటిటి కార్డును వెంట తెచ్చుకోవాల్సిందిగా సూచించారు.




## గ్రూప్ 4 పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు

**కరీంనగర్ ప్రభాతవార్త:** జూలై 1వ తేదీన జరగనున్న గ్రూప్ 4 పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. పరీక్ష నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 154 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 54,019 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. రెండు విడతలుగా ఈ పరీక్ష కొనసాగనున్నదని, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తర్వాత మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ పరీక్ష జరగనున్నదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 15 నిమిషాల ముందుగా చేరుకోవాలని, ఉదయం 9:45 గంటలకు, తర్వాత మధ్యాహ్నం 2:15 గంటలకు పరీక్షా కేంద్రాలలోని ప్రధాన గేట్లను మూసివేస్తారని, ఆలస్యంగా వచ్చే అభ్యర్థులను అనుమతించారని, పరీక్ష ముగిసేంతవరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల నుండి బయటకు అనుమతించడం జరగదని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్‌లతో పాటు ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవాని, పరీక్షా కేంద్రాల్లోని ప్రధాన గేట్ల వద్ద అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి పంపించడం జరుగుతందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

**144 సెక్షన్ అమలు..**పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది జమకూడి ఉండకూడదని పేర్కొన్నారు. పరీక్ష జరుగుతున్న ప్రాంతాల్లో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ఏదైనా అసవరం ఉన్నట్లైతే సంబందిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను పరీక్ష ముగిసేంతవరకు మూసి ఉంచాలని అన్నారు.





## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన డిఎస్పీ రాజశేఖర్ రాజు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన డిఎస్పీ రాజశేఖర్ రాజు.ఇటీవలే ఆయన డిఎస్పీగా పదోన్నతి పొందారు.

## ఎఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో గిరిజన సంక్షేమ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో ఉన్న ఒక ఎఎన్ఎం పోస్టు కోసం ఆసక్తి, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో 2023-24 సంవత్సరానికి గాను ఒక ఎఎన్ఎం పోస్టులో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, అభ్యర్థులు 18 నుంచి 44 సంవత్సరాల వయస్సు మించరాదని, దరఖాస్తు దారు 10వ తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులై ఉండి ప్రభుత్వంచేగ ఉర్తింపు పొందిన విద్యా సంస్థల్లో 18 నెలలు ఎఎన్ఎం శిక్షణలో ఉత్తీర్ణులై ఉండాలని, దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. గిరిజన విద్యా సంస్థలలో పని చేసిన అనుభవం కలిగిన వారికి ఒక సంవత్సరానికి ఐదు శాతం చొప్పున గరిష్టంగా నాలుగు సంవత్సరాలకు 20శాతం వెయిటేజీ ఇవ్వబడుతుందని, అర్హత పరీక్షల్లో మెరిట్ మార్కులు, టిడబ్ల్యూడి విద్యాసంస్థల్లో పని చేసిన అనుభవానికివెయిటేజీ ద్వారా ఎంపిక చేయబడుతుందని, నెలకు 22వేల 750 రూపాయలు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం ఉంటుందని, జిల్లాలో ఒక పోస్టు ఉందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన అన్ని పత్రాలతో ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా జులై 13లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం 9652118867, 9985444266 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## సాయిచంద్ హఠాన్మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గంగుల

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మృతిపై రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాయిచంద్ మరణ వార్త తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. తెలంగాణ ఒక్క గొప్ప గొంతుకను కోల్పోయిందని, ఉద్యమంలో పునర్నిర్మాణంలో తనది విస్మరించలేని పాత్ర అని, తన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని పేర్కొన్నారు.

## అంచనాలను తయారు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న గణాంక శాఖ

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్






**కరీంనగర్ ప్రభాతవార్త:** దేశ అభివృద్ధి, సాధించిన ప్రగతిని గురించి అంచనాలను విశ్లేషించి సిద్ధం చేయడంలో ప్రణాళిక అధికారుల పాత్ర కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. గురువారం ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాల నోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమవేశ మందిరంలో నిర్వహించిన 17వ జాతీయ గణాంక దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలను గావించారు. ఈ సందర్భంగా గణాంకాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహల్ల నోబిస్ వ్యవసాయ, సాంకేతిక రంగంలో కనుగొన్న పద్ధతులను ఉపయోగించి ఇప్పటికి పలు అంచనాలను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అంచనాలను తయారు చేయడంలో కీలక పాత్రను పోషిస్తున్నటువంటి మండల, జిల్లా గణాంక అధికారులందరు సమాచార సేకరణ, వాటిని విశ్లేషించడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అత్యంత ఉన్నత స్థానంలో ఉన్నటువంటి గూగుల్, ఫేస్‌బుక్, మైక్రోసాఫ్ట్, ట్విటర్ వంటి సంస్థలే ప్రధాన కారణమని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచారము 2021-22 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ముఖ్య ప్రణాళిక అధికారి డి.కోమురయ్య, గణాంక అధికారి వి.రాందత్తరెడ్డి, ఉప గణాంక అధికారులు వి.శ్రీనివాస్, కే.సంపత్‌కుమారు, డి.జ్యోతి, యు.తిరుపతి, మండల సహాయ గణాంక అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.